# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

3rd ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 07 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 280/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ట్రంప్ ఎఫెక్ట్: ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు.. దూసుకెళ్లిన సూచీలు



# అమెరికాలో ట్రంప్ 2.0..

2

## అధ్యక్ష ఎన్నికల్లో జయభేరి

- తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మేజిక్ ఫిగర్
- (270)ను దాటి 277 ఎలక్టోరల్ ఓట్లతో జయకేతనం
- ఇంకా మూడు రాష్ట్రాల్లో ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు
- దాదాపు 30కు పైగా ఎలక్టోరల్ ఓట్లు దక్కే అవకాశం ఉంది



## కంగ్రాట్స్ మై ఫ్రెండ్

## ట్రంప్‌నకు మోదీ అభినందనలు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయానికి అతి చేరువలో ఉన్న డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# నిరుద్యోగులకు ఊహించని..

# షాక్..!!

## ఏపీ మెగా డీఎస్సీ వాయిదా!

కోటి ఆశలతో ఎప్పుడెప్పుడాని ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఊహించని షాక్ ఎదురైంది. బుధవారం విడుదలకానున్న మెగా డీఎస్సీ వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు విడుదల చేస్తారన్న దానిపై కూడా క్లారిటీ లేదు. దీంతో లక్షలాది మంది నిరుద్యోగుల ఆశలు నీరుగారిపోయే పరిస్థితి నెలకొంది..

- షెడ్యూల్ ప్రకారం బుధవార డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావాలి
- కానీ అనివార్య కారణాల వల్ల డీఎస్సీ ప్రకటనను వాయిదా వేసిన అధికారులు
- మరో రెండ్రోజుల వ్యవధిలో 6వ తేదీన డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడుతుందని
- ...పాఠశాల విద్యాశాఖ నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించింది
- కానీ ఊహించని రీతిలో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటన వాయిదా పడింది
- దీంతో ఎప్పటికి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారనే దానిపై స్పష్టత కొరవడింది
- మరోవైపు మెగా డీఎస్సీ వాయిదా పడటానికి ఎస్సీ రిజర్వేషన్లే కారణమని తెలుస్తోంది
- ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయకూడదని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది
- ఎస్సీ రిజర్వేషన్లతో ఎస్సీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆక్షేపిస్తుంది
- కూటమి సర్కారు కొలువుతీరిన తొలిరోజునే 16,317 పోస్టులను భర్తీ చేసేలా మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం చంద్రబాబు సంతకం చేశారు
- ఎక్కువ ఖాళీలు భర్తీ చేయనుండటంతో నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తాయి




**అమరావతి :** రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఎప్పుడెప్పుడాని ఎదురు చూస్తున్న మెగా డీఎస్సీ 2024 ప్రకటన వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం బుధవాంర డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉంది. కానీ అనివార్య కారణాల వల్ల డీఎస్సీ ప్రకటనను అధికారులు వాయిదా వేశారు. సోమవారం టెట్ ఫలితాలను ప్రకటించిన అధికారులు.. మరో రెండ్రోజుల వ్యవధిలో 6వ తేదీన డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడుతుందని పాఠశాల విద్యాశాఖ నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించింది. దీంతో వెంటనే మెగా డీఎస్సీని కూడా విడుదల చేస్తారని అంతా ఆశించారు. కానీ ఊహించని


2లో

### ఇండో-యూఎస్ సంబంధాలు మరింత

# బలోపేతమవ్వాలి

- డొనాల్డ్ ట్రంప్‌నకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు
- తమ దేశాన్ని ముందుకు నడిపించే ప్రక్రియలో విజయం సాధించాలి
- 'ఎక్స్' వేదికగా వెల్లడించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రధాని మోదీ, ట్రంప్ నాయకత్వంలో రెండు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయాలి
- రెండు దేశాలు పరస్పర సహకారాన్ని పెంపొందింప జేసుకుంటాయని విశ్వసిస్తున్నాం : ఏపీ సీఎం

**అమరావతి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. తమ దేశాన్ని ముందుకు నడిపించే ప్రక్రియలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ట్రంప్ మొదటి పదవీ కాలంలో ఇండో-యూఎస్ సంబంధాలు గణనీయంగా బలోపేతమయ్యాయని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రధాని మోదీ, ట్రంప్ నాయకత్వంలో రెండు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. రెండు దేశాలు పరస్పర సహకారాన్ని పెంపొందింప జేసుకుంటాయని విశ్వసిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అన్‌స్టాపబుల్ విజయం అందుకున్న రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు



హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొన్న వారం దర్నీ బాలకృష్ణ అభినందించారు.



# విద్యార్థులకు గుడ్‌న్యూస్..

### 'పీఎం-విద్యాలక్ష్మి'కి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

**ఢిల్లీ:** విద్యార్థులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. పీఎం-విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎం-విద్యాలక్ష్మి పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకు రుణం లభించనుంది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది. క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిస్తూ.. ఎఫ్‌సీఐలో మూలధన అవసరాలకు రూ.10,700 కోట్లను కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. పీఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా ఏటా 22లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఇది సరళమైన, పారదర్శకమైన స్టూడెంట్ ఫ్రెండ్లీ ప్రక్రియ అని మంత్రి తెలిపారు. రూ.8లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు. రూ.10లక్షల వరకు రుణాలపై రూ.3శాతం వడ్డీరాయితీ కల్పించనున్నారు. ఏదైనా ప్రభుత్వ స్కాలర్‌షిప్ లబ్దిదారులు ఈ పథకానికి అనర్హులు. విద్యార్థులు పీఎం విద్యాలక్ష్మి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# నెల రోజుల్లో పోలీసు వ్యవస్థను...

# గాడిన పెడదాం!

### మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత రాజకీయ అంశాలపై అమాత్యులతో చంద్రబాబు చర్చలు

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైకాపా చేస్తున్న సోషల్ మీడియా ప్రచారంపైనా సుదీర్ఘ చర్చ
- ప్రభుత్వాన్ని కించపరిచే పోస్టులపై ఉదాసీనత తగదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మొదటి ప్రస్తావన
- అసభ్య, అవాస్తవ పోస్టులపై ఫిర్యాదులు వస్తున్నా, కొందరు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు..
- జగన్ ప్రభుత్వంలో క్రియాశీలంగా వ్యవహరించిన కొందరు అధికారులే ఇప్పుడు కీలక పదవుల్లో ఉన్నారు
- కొంతమంది అధికారుల తీరువల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు
- పలు జిల్లాల ఎస్పీలు మంత్రుల ఫోన్లకు సరిగా స్పందించడం లేదు..
- కింది స్థాయిలో డీఎస్పీ, సీఐలపై నెపం నెట్టి.. తప్పించుకుంటున్నారని మంత్రులు చంద్రబాబుకు వెల్లడి
- గత ప్రభుత్వం నుంచే పోలీసులు ఇలా తయారయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం
- సమస్యలపై ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ నెల రోజుల్లో వ్యవస్థను గాడిన పెడదామని సీఎం స్పష్టం
- సోషల్ మీడియాలో అసత్య పోస్టులను ఇకపై ఉపేక్షించేది లేదు..: సీఎం చంద్రబాబు



**అమరావతి:** నెల రోజుల్లో పోలీసు వ్యవస్థను గాడిన పెడదామని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత రాజకీయ అంశాలపై అమాత్యులతో చంద్రబాబు చర్చించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైకాపా చేస్తున్న సోషల్ మీడియా ప్రచారంపైనా సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రభుత్వాన్ని కించపరిచే పోస్టులపై ఉదాసీనత తగదని



ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మొదటిగా ప్రస్తావించినట్లు తెలిసింది. అసభ్య, అవాస్తవ పోస్టులపై ఫిర్యాదులు వస్తున్నా, కొందరు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పవన్ కల్యాణ్ అన్నట్లు సమాచారం. జగన్ ప్రభుత్వంలో క్రియాశీలంగా వ్యవహరించిన కొందరు అధికారులే ఇప్పుడు కీలక పదవుల్లో ఉన్నారనే అంశం చర్చకు వచ్చింది. కొంతమంది అధికారుల తీరువల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పలు జిల్లాల ఎస్పీలు మంత్రుల ఫోన్లకు సరిగా స్పందించడం లేదని తెలిసింది. కింది స్థాయిలో డీఎస్పీ, సీఐలపై నెపం నెట్టి.. తప్పించుకుంటున్నారని మంత్రులు చంద్రబాబుకు తెలిపారు. ఈ సమయంలో కలగజేసుకున్న పవన్ కల్యాణ్.. తానూ అందుకే తీవ్రంగా స్పందించాల్సి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం నుంచే పోలీసులు ఇలా తయారయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ నెల రోజుల్లో వ్యవస్థను గాడిన పెడదామని సీఎం స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అసత్య పోస్టులను ఇకపై ఉపేక్షించేది లేదన్నారు.

# నిరుద్యోగులకు ఊహించని షాక్..

## ఏపీ మెగా డీఎస్సీ వాయిదా!

**(మొదటిపేజి తరువాయి)** రీతిలో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటన వాయిదా పడింది. దీంతో ఎప్పటికి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారనే దానిపై స్పష్టత కొరవడింది. ప్రస్తుతానికి డీఎస్సీని తాత్కాలికంగా వాయిదా వేశారు. మరోవైపు మెగా డీఎస్సీ వాయిదా పడటానికి ఎస్సీ రిజర్వేషన్లే కారణమని తెలుస్తోంది. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయకూడదని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది. ఎస్సీ రిజర్వేషన్లతో ఎస్సీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆక్షేపిస్తుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో వర్గీకరణ పూర్తయ్యే వరకు డీఎస్సీ ప్రకటన ఇవ్వడానికి వీలులేదని MRPS డిమాండ్ చేస్తుంది. ఈ క్రమంలోనే మంగళవారం నాడు ఏపీ సీఎం చంద్రబాబుతో




మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఆయన రిజర్వేషన్ల అమలుకు సంబంధించి పలు అంశాలను సీఎంతో చర్చించారు. డీఎస్సీ నియామకాల్లో ఎస్సీ రిజర్వేషన్ల అంశం కొలిక్కిరాకపోవడం, దీనిపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తుంది. కూటమి సర్కారు కొలువుతీరిన తొలిరోజునే 16,317 పోస్టులను భర్తీ చేసేలా మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం చంద్రబాబు సంతకం చేశారు. ఎక్కువ ఖాళీలు భర్తీ చేయనుండటంతో నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తాయి. ఇందులో ఎస్జీటీ 6371 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు 7725 పోస్టులు, టీజీటీ 1781 పోస్టులు, పీజీటీ 286 పోస్టులు, ప్రిన్సిపల్ 52 పోస్టులు, పీఈటీ 132 పోస్టులు ఉండనున్నాయి.

# కంగ్రాట్స్ మై ఫ్రెండ్

### ట్రంప్‌నకు మోదీ అభినందనలు

**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయానికి అతి చేరువలో ఉన్న డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.**

**ఢిల్లీ:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపుగా ఖాయమైంది. ఆయన మెజార్టీ మార్క్‌కు అతి చేరువలో ఉన్నారు. ఈ



సందర్భంగా ట్రంప్‌నకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. కంగ్రాట్స్ మై ఫ్రెండ్ అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు తగ్గట్టుగా.. భారత్-యూఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసిపనిచేద్దాం. ప్రపంచ శాంతి, సుస్థిరత్వం, శ్రేయస్సు కోసం పాటుపడదాం" అని ఆ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే గతంలో పలు వేదికల్లో ఇద్దరు కలిసి దిగిన చిత్రాలను పంచుకున్నారు. ఇదిలా ఉంటే.. ట్రంప్ 267 ఎలక్టోరల్ ఓట్లతో విజయానికి అతి సమీపంలో ఉన్నారు. మరో మూడు ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే అధ్యక్షుడిగా ట్రంప్ విజయం ఖరారైనట్లే. ఈ సందర్భంగా ఆయన తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు. "ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను" అని అన్నారు.

# బాలుడికి పూనిన శివుడు..

### అక్కడ శివలింగం ఉందని వాక్కు.. వెళ్లి తవ్వకాలు జరపగా...

**మణుగూరులో ఓ బాలుడు వింతగా ప్రవర్తిస్తున్నాడు. తనను తాను శివ స్వరూపంగా చెబుతున్నాడు. ఫలానా చోట భూమిలో శివలింగం ఉందంటూ చెప్పడంతో.. అందరి సమక్షంలో తవ్వకాలు జరిపారు. ఆ తర్వాత ఏమైందంటే..?**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కమలాపురంలో అశోక్ అనే బాలుడు వింత ప్రవర్తన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత మూడు నెలలుగా తనకు తాను శివ స్వరూపంగా చెప్పుకుంటూ వింతగా ప్రవర్తిస్తున్నాడు. తన రూపమైన శివలింగం భూమిలో ఆరడుగుల లోతులో ఉందంటూ దానిని బయటకు తీయాలంటూ చెప్తున్నాడు. ఇదే విషయంపై గత కొంతకాలంగా చర్చించిన గ్రామంలోని పెద్ద మనుషులు.. మంగళవారం రోజున తవ్వకాలు జరిపారు. ఆరడుగుల లోతు తీసినా ఎటువంటి విగ్రహం బయటపడకపోవడంతో చిన్నబోవాల్సిన పరిస్థితి వచ్చింది. బాలుడు చెబుతున్న ప్రదేశం పూర్తిగా అటవీ ప్రాంతం. గతంలో ఇక్కడ పోడు నరికి నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నించగా అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. బాలుడు చూపించిన ప్రదేశం కూడా గతంలో వారు ఆక్రమించిన స్థలం పక్కనే ఉండడం గమనార్హం. అటవీ భూమిని ఆక్రమించుకునేందుకే దేవుడు పేరుతో ఇలా డ్రామాలు చేస్తున్నారంటూ అటవీశాఖ అధికారులు చెప్తున్నారు.

### పేదల బియ్యాన్ని అమ్ముకుని

# పరువు పోగొట్టుకున్న సివిల్ సప్లయిస్ అధికారి..

**ఆయనో బాధ్యత కలిగిన సివిల్ సప్లయ్ అధికారి. రెక్కాడితే గానీ డొక్కాడనే పేదలు కాసిన్ని గంజినీళ్లు తాగేందుకు ఆధారపడే రేషన్ బియ్యంపైనే కన్నేశాడు. అడ్డగోలుగా అవినీతికి పాల్పడి భారీ మొత్తంలో రేషన్ బియ్యాన్ని పక్కదోవ పట్టించాడు. చివరాకరికి అతగాడి పాపం పండి అధికారులకు చిక్కాడు..**

**తిరుపతి :** పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టింది. ఏకంగా రూ.30 లక్షల విలువైన రేషన్ బియ్యం అమ్ముకున్న ఒక అధికారి నిర్వాకం బట్ట బయలైంది. దాదాపు 5 వేల




బస్తాల రేషన్ బియ్యం సొంత అవసరాలకు వాడుకొని విలాసవంతమైన జీవితాన్ని గడిపిన సివిల్ సప్లై డిటి సిహెచ్ విష్ణు అరెస్టుతో ఈ వ్యవహారం బయటపడింది. ఈ ఘటన తిరుపతి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. పుత్తూరు సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసిల్దార్ విష్ణును అరెస్ట్ చేసిన పోలీసులు.. పుత్తూరు పౌరసరఫరాల శాఖ గోదాము నుంచి రేషన్ బియ్యం అక్రమంగా తరలించినట్లు తేల్చారు. పుత్తూరు పిచ్చాటూరు మండల లెవెల్ స్టాక్ పాయింట్స్ నుంచి దాదాపు 5040 రేషన్ బియ్యం బస్తాలను అక్రమంగా విక్రయించినట్లు దర్యాప్తులో గుర్తించారు. 2022 డిసెంబర్ నుంచి 2024 ఆగస్టు వరకు పుత్తూరు, పిచ్చాటూరు ఎంఎల్ఎస్ పాయింట్స్ అధికారిగా పనిచేసిన సీహెచ్ విష్ణుపై పలు ఫిర్యాదులు రావడంతో శాఖాపరమైన విచారణ చేపట్టిన జిల్లా యంత్రాంగం ఈ మేరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. దీనిలో భాగంగా లోతైన దర్యాప్తు చేపట్టి.. సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ సిహెచ్ విష్ణుపై ఫిర్యాదు చేసింది. విష్ణుపై ఆహార భద్రత చట్టం-1955 ప్రకారం 314, 316, 316(5), 318(4),7(1) ఇలా పలు సెక్షన్ల కింద నమోదైన కేసులో సీహెచ్ విష్ణును అరెస్ట్ చేశారు. నగరి, ఏర్పేడు, కడపకు చెందిన కొందరు బియ్యం వ్యాపారులతో చేతులు కలిపి రేషన్ బియ్యం అమ్మకాలు సాగినట్టు పోలీసులు గుర్తించారు. పుత్తూరు సివిల్ సప్లయిస్ గోదాము నుంచి రూ 14.90 లక్షల విలువైన 2840 బస్తాలు, పిచ్చాటూరు ఎంఎల్ఏస్ పాయింట్ నుంచి రూ 14.80 లక్షల విలువైన 2200 బస్తాల రేషన్ బియ్యం విక్రయించినట్లు విచారణలో వెల్లడించారు. అప్పులు విలాసాలకు అలవాటు పడి అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంలో కడప, నగరి, ఏర్పేడు బియ్యం వ్యాపారుల భాగస్వామ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ స్కామ్‌లో మరో పౌర సరఫరాల శాఖ అధికారి కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని విక్రయించి అక్రమ సంపాదనకు పాల్పడిన సివిల్ సప్లైస్ డిటీ సీహెచ్ విష్ణు నెల్లూరు, చెన్నై, గూడూరులోని కొందరి వ్యక్తుల వద్ద అప్పులు కూడా చేసినట్లు తేల్చారు.

# అమెరికాలో ట్రంప్ 2.0..

### అధ్యక్ష ఎన్నికల్లో జయభేరి..తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మేజిక్ ఫిగర్ ..(270)ను దాటి 277 ఎలక్టోరల్ ఓట్లతో జయకేతనం

### ఇంకా మూడు రాష్ట్రాల్లో ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు...దాదాపు 30కు పైగా ఎలక్టోరల్ ఓట్లు దక్కే అవకాశం ఉంది

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మేజిక్ ఫిగర్ (270)ను దాటి 277 ఎలక్టోరల్ ఓట్లతో జయకేతనం ఎగురవేశారు. ఇంకా మూడు రాష్ట్రాల్లో ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఆయనకు ఇంకా దాదాపు 30కు పైగా ఎలక్టోరల్ ఓట్లు దక్కే అవకాశం ఉంది. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లోని జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు. దీంతో పాటు మరో నాలుగు స్వింగ్ స్టేట్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం.. ట్రంప్ 277 ఎలక్టోరల్ ఓట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన జార్జియా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, కాన్సస్, అయోవా, మోంటానా, యుటా, నార్త్ డకోటా, వయోమింగ్, సౌత్ డకోటా, నెబ్రాస్కా, ఓక్లహోమా, టెక్సాస్, ఆర్కాన్సాస్, లూసియానా, ఇండియానా, కెంటకీ, టెన్నెసీ, మిస్సోరి, మిసిసిపి, ఒహాయో, వెస్ట్ వర్జీనియా, అలబామా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా, ఐడహో, విస్కాన్సిన్ రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు. మరోవైపు అత్యంత కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లో జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా రిపబ్లికన్ల వశమయ్యాయి. నెవడా, మిషిగన్, ఆరిజోనాలో మాత్రం



ట్రంప్ ముందంజలో దూసుకెళ్తున్నారు. ఇక, అమెరికా ఎన్నికల ఫలితాల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 224 ఎలక్టోరల్ సీట్లను కైవసం చేసుకున్నారు. కాలిఫోర్నియా, ఒరెగన్, వాషింగ్టన్, న్యూ మెక్సికో, వర్జీనియా, ఇల్లినోయీ, న్యూజెర్సీ, మేరీల్యాండ్, వెర్మాంట్, న్యూయార్క్, కనెక్టికట్, డెలవేర్, మసాచుసెట్స్, రోడ్ ఐల్యాండ్, కొలరాడో, హవాయి, న్యూహ్యాంప్‌షైర్, మిన్నెసోటా, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియాను సొంతం చేసుకున్నారు.

**ఏ రాష్ట్రంలో ఎవరికి ఎన్నెన్ని ఎలక్టోరల్ ఓట్లు**

**ట్రంప్ గెలిచిన రాష్ట్రాలివే..** అలబామా 9, ఆర్కాన్సాస్ 6, ఫ్లోరిడా 30, జార్జియా 16, అయోవా 6, ఐడహో 4, ఇండియానా 11, కాన్సస్ 6, కెంటకీ 8, లూసియానా 8, మైన్ 1, మిస్సోరి 10, మిసిసిపి 6, మోంటానా 4, నార్త్ కరోలినా 16, నార్త్ డకోటా 3, నెబ్రాస్కా 4, ఒహాయో 17, ఓక్లహోమా 7, పెన్సిల్వేనియా 19, సౌత్ కరోలినా 9, సౌత్ డకోటా 3, టెన్నెసీ 11, టెక్సాస్ 40, యుటా 6, వెస్ట్ వర్జీనియా 4,వయోమింగ్ 3, విస్కాన్సిన్ 10

**కమలా హారిస్ గెలిచిన రాష్ట్రాలివే..** కాలిఫోర్నియా 54, కొలరాడో 10, కనెక్టికట్ 7, డీసీ 3, డెలవేర్ 3, హవాయి 4, ఇల్లినోయీ 19, మసాచుసెట్స్ 11, మేరీల్యాండ్ 10, మైన్ 1, మిన్నెసోటా 10, నెబ్రాస్కా 1, న్యూహ్యాంప్‌షైర్ 4, న్యూజెర్సీ 14, న్యూమెక్సికో 5, న్యూయార్క్ 28, ఒరెగాన్ 8, రోడ్ ఐల్యాండ్ 4, వర్జీనియా 13, వెర్మాంట్ 3, వాషింగ్టన్ 12 ఇంకా నెవడా 6, మిషిగన్ 15, మైన్ 2, ఆరిజోనా 11, అలస్కా 3లో ఫలితాలు ప్రకటించాల్సి ఉంది.

### ట్రంప్ ఎఫెక్ట్: ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు..

# దూసుకెళ్లిన సూచీలు

**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 901 పాయింట్లు, నిఫ్టీ 274 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి.**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం దాదాపు ఖరారైన వేళ.. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 24,500 కాస్త దూరంలో నిలిచింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజే రూ.8




లక్షల కోట్లు పెరిగి రూ.452 లక్షల కోట్లకు పెరిగింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ట్రంప్ పైచేయి సాధించడంతో ముఖ్యంగా ఐటీ షేర్లలో ఇవాళ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఇన్ఫోసిస్, టీసీఎస్, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. నిఫ్టీ ఐటీ సూచీ దాదాపు 4 శాతం మేర లాభపడింది. సూచీలోని 10 స్టాక్స్ లాభాల్లో ముగియడం గమనార్హం. ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్న వేళ డాలరు ఇండెక్స్ బలపడడం ఐటీ స్టాక్స్‌కు పాజిటివ్‌గా మారింది. ఆయా కంపెనీలకు అమెరికా కరెన్సీలోనే ఆదాయం వస్తుండడం ఇందుక్కారణమని అనలిస్టులు చెబుతున్నారు. మరోవైపు ట్రంప్ వస్తే చైనాపై సుంకాల మోత మోగుతుందన్న కారణంతో హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 79,771.82 పాయింట్ల వద్ద (79,476.63) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇటీవల వరుస నష్టాలతో భారీగా పతనమైన సూచీలు కాస్త కోలుకున్నాయి. సెన్సెక్స్ మళ్లీ 80 వేల మార్కును దాటడమే కాకుండా.. ఇంట్రాడేలో 80,569.73 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 901.50 పాయింట్ల లాభంతో 80,378.13 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 270.75 పాయింట్ల లాభంతో 24,484 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.30గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 74.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2733 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది.

### ఎల్ఎంవీ లైసెన్స్‌తో కమర్షియల్...

# వాహనాలు నడపొచ్చు: సుప్రీంకోర్టు

**లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్‌తో రవాణా వాహనాన్ని నడపొచ్చని.. దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.**


**ఢిల్లీ:** లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ వివాదంపై సుప్రీంకోర్టు ఓ కీలక తీర్పు వెలువరించింది. ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనాన్ని కూడా నడపొచ్చని.. దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. వ్యాపారం చేసుకొనే వ్యక్తులు, ఆటోలు, క్యాబ్‌లు నడిపేవారు ఎల్ఎంవీ లైసెన్స్‌తో 7,500 కిలోల కంటే తక్కువ బరువున్న కమర్షియల్ వాహనాలను



నడపొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెల్లడించింది. 2017 ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో త్రిసభ్య ధర్మాసనం 7500 కిలోల గరిష్ఠ బరువుకు మించని రవాణా వాహనాన్ని తేలికపాటి వాహనం(ఎల్ఎంవీ) పరిధి నుంచి మినహాయించవద్దని తీర్పునిచ్చింది. అయితే దానికి అనుమతిస్తే ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్న వ్యక్తి బస్సు, ట్రక్కు లేదా రోడ్ రోలర్‌ను కూడా నడపడానికి వీలు కల్పిస్తుందని, దీనివల్ల పౌరుల జీవితాలు ప్రమాదంలో పడతాయని పేర్కొంది. నష్టపరిహారం చెల్లించడానికి బీమా కంపెనీలపై భారం పెరిగే అవకాశం ఉందని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీలు త్రిసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ సుప్రీంలో 75 పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై తాజాగా దర్యాప్తు చేసిన జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునే పూర్తిగా సమర్థిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు వేసిన పిటిషన్లను కొట్టేసింది. మోటారు వాహనాల చట్టం (MV చట్టం) కింద పేర్కొన్న అదనపు శిక్షణ, అర్హత ప్రమాణాలు 7,500 కిలోల కంటే తక్కువ బరువును రవాణా చేసే వాహనాలను నడపాలనుకొనే వ్యక్తులకు వర్తిస్తాయని పేర్కొంది. అంతకంటే ఎక్కువ బరువున్న వాహనాలు ఈ పరిధిలోకి రావని స్పష్టం చేసింది. ఇది డ్రైవర్ల జీవనోపాధికి సంబంధం చిన సమస్య కాబట్టి చట్టానికి సవరణలు తీసుకువచ్చి.. వారికి ఒక మార్గాన్ని చూపాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ సవరణలు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (ఎంఓఆర్‌టిహెచ్) వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అటార్నీ జనరల్ ఆర్.వెంకట రమణి న్యాయస్థానానికి తెలియజేశారు. సరైన సమయంలో వాటిని నోటిఫై చేస్తామన్నారు.

### నేటి నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం.. మధ్యాహ్నం నుంచి ఇంటికి!

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలను (ప్రైమరీ స్కూళ్లు) బుధవారం నుంచి సగం పూటే నిర్వహించనున్నారు. ప్రైమరీ స్కూళ్లను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకే నడుపుతారు. రాష్ట్రంలో కుల గణన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కుల గణన బుధవారం నుంచి ప్రారంభంకానున్నది. సర్వే కోసం ప్రాథమిక



పాఠశాలల్లో పనిచేసే సెండరీ గ్రేడ్ టీచర్లు, హెచ్‌ఎంల సేవలను వినియోగించుకుంటున్నారు. అందువల్ల రాష్ట్రంలోని దాదాపు 18,241 ప్రాథమిక స్కూళ్లు సగంపూట మాత్రమే తెరుచుకోనున్నాయి. మధ్యాహ్నం నుంచి పాఠ శాలలను మూడు వారాల పాటు మధ్యాహ్నం ఒంటిగంట వరకూ నడపాలని పాఠశాల విద్య డైరెక్టరేట్ ఆదేశాలు జారీ చేసింది. మధ్యాహ్న భోజనం తర్వాత విద్యార్థులను ఇళ్లకు పంపడం జరుగుతుంది. నవంబర్ 30 వరకు ఈ సర్వే కొనసాగనుంది. ఇందులో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు 80 వేల మంది ఎన్యూమరేటర్లను ప్రభుత్వం నియమించింది. వీరిలో 36,559 టీచర్లు, 3,414 మంది ప్రాథమిక పాఠశాలల హెడ్ మాస్టర్లు ఉన్నారు. ఇక ఇతర సిబ్బందిలో కార్యదర్శులు, గ్రామస్థాయి సిబ్బంది ఉండటం విశేషం. మండలస్థాయిలో సర్వే పర్యవేక్షణకు సుమారు 8 వేల మందిని సూపర్‌వైజర్లు, నోడల్ ఆఫీసర్లుగా మరో 620 మందిని ప్రభుత్వం నియమించింది. బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభంకానున్న కులగణన సర్వేలో మూడు రోజులపాటు హౌస్‌లిస్టింగ్ చేపడతారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల పేర్లను కోడ్‌రూపంలో, వార్డు నంబర్, ఇంటి నంబర్, వీధి పేరు కూడా నమోదు చేస్తారు. ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్‌లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారు. 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నల ద్వారా సమాచారం సేకరిస్తారు. ఇందులో ఆధార్, ధరణి పాస్‌బుక్, సెల్‌ఫోన్ నంబర్లు కూడా నమోదు చేసుకుంటారు. మొత్తం వివరాలు పూర్తి అయ్యాక, తాను చెప్పిన వివరాలన్నీ నిజమేనని చెబుతూ కుటుంబ యజమాని సంతకం తీసుకుంటారు. ఈ లెక్కన ఒక్కో కుటుంబం వివరాల నమోదుకు 10 నుంచి 20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఇలా ఒక్కో ఎన్యూమరేటర్ 150 ఇండ్లను సందర్శించాల్సి ఉంటుంది.

సూర్య



### యురేనియం లభ్యత, పరిశోధన కోసం ఎలాంటి

# బోర్ల త్రవ్వకాలు జరగడం లేదు

**ప్రజలు భయాందోళనలు చెందవద్దు..వదంతులను, అసత్య ప్రచారాలను నమ్మవద్దు**

**కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ చుట్టుప్రక్కల గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు నవంబర్ 06 సూర్య న్యూస్ :** యురేనియం లభ్యత, పరిశోధన కోసం ఎలాంటి బోర్ల త్రవ్వకాలు జరగడం లేదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బుధవారం ఒక ప్రకటనలో కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ చుట్టుప్రక్కల గ్రామాలప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాబట్టి ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని కలెక్టర్ కోరారు.. ఎలాంటి వదంతులను, అసత్య ప్రచారాలను నమ్మవద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..గత కొన్ని రోజులుగా కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు యురేనియం లభ్యత కోసం బోర్ల త్రవ్వకాలకు వ్యతిరేకంగా చేపడుతున్న నిరసనలు, ఆందోళనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# పార్డ్ఇండియా చిరుచేదోడు




**దేవరపల్లి అక్టోబర్ 06సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని యర్నగూడెం గ్రామానికి చెందిన బలే శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పార్డ్ఇండియా వ్యవస్థాపకులు బేతాళ వీరాస్వామి సూచన మేరకు సంస్థ సభ్యులు 25కిలోల బియ్యం బస్తాను శేఖర్ కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో పార్డ్ సంస్థ సభ్యులు ధూళిపూడి రవీంద్ర సోమశెట్టి, వెంకటరావు,వైద్యులు సత్యనారాయణ, కొంపల్లి బాబూరావు, బేతాల దుర్గాభవాని గాలింకి హేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధితులకు...

# జనసేన నాయకులు చేయూత

**మహానంది నవంబర్ 06 సూర్య న్యూస్:** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని కొత్తకోటలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంబంధించి నష్టపోయిన బాధితులను



జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మా రెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున బుధవారం పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయంగా రూ.5 వేలు నగదు,రెండు బియ్యం బస్తాలు, నిత్యవసర సరుకులు, కూరగాయలు, చీరలు అందజేశారు. అనంతరం గాజుల పల్లెకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి ఆర్థిక సహాయంగా రూ.7 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పిన బాధితులకు ప్రతి ఒక్కరు సహాయం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గురునాథ రాయల్, బొనాసి ప్రసాద్, శివ, వేణు, శివ నాగిరెడ్డి, దుర్గ, శ్రీను, శివుడు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన

# కొండూరు విద్యార్థులు

**హిందూపురం నవంబర్ 05సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం పరిధిలోని కొండూరు పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల వ్యాయమ



ఉపాధ్యాయుడు శివకుమార్మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.సాఫ్ట్ బాల్ విభాగంలో అనంతపురంలోని ఆర్ డి టి స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండూరు విద్యార్థి దుర్గాప్రసాద్, అండర్ 14 బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లలిత, అండర్ 14 విభాగంలో మొదటి స్టాండ్ బైగా పరమేష్, రాష్ట్రస్థాయి సాఫ్ట్ పాల్ పోటీలకు ఎంపికయ్యారు.బేస్ బాల్ విభాగంలో అండర్ 17 బెస్ట్ బాల్ లో నౌషద్, అండర్ 14 విభాగంలో లోహిత్, ప్రభాకర్, ఎంపికయ్యారు. నెట్ బాల్ విభాగంలోనెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 9వ తరగతి విద్యార్థి నాని, 8వ తరగతి విద్యార్థిని నవ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్ పేర్కొన్నాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు బి.శివకుమార్, పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాజు స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# చలో కలెక్టరేట్ విజయవంతం

**హిందూపురం నవంబర్ 06సూర్య న్యూస్** గత కొంత కాలంగా విద్యార్థుల సమస్యలు పరిస్కరించాలి అని బుధవారం పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా





విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఫ్ ఐ జిల్లా ఉపాధక్షుడు బాబావలి మాట్లాడుచు గత విద్యాసంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న వసతి దీవెన విద్య దీవెన 3,480 కోట్ల రూపాయలు విడుదల చేయాలి , ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి,హాస్టల్ సొంతభవనాలు కేటాయించి మెస్ చార్జీలు నెలకు 3000 రూపాయలు పెంచాలి,డిగ్రీ కళాశాలలో మేజర్ మైనరు హానర్స్ విధానాన్ని రద్దు చేయాలి, జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ వర్తింపజేయాలి, పై డిమాండ్ల సాధన కోసం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, జిల్లా వ్యాప్తంగా ఎస్ ఫ్ ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి బోర్డు మెంబర్గా ప్రశాంతిరెడ్డి ప్రమాణస్వీకారం

**హాజరైన ఎంపీ వేమిరెడ్డి, ముఖ్య నాయకులు**







**నెల్లూరు నవంబర్ 06 సూర్య న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం ఉదయం టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడు గారు, ఇతర సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయంలో ఆమె బోర్డు మెంబర్గా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి తో పాటు తనయులు అర్జున్రెడ్డి, నీలిమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు కోటంరెడ్డి గిరిధర్రెడ్డి, కోడూరు కమలాకర్రెడ్డి తదితరులు వేమిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చైతన్య కృష్ణ, వంశీరెడ్డి, కేతంరెడ్డి వినోద్రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, చెంచు కిషోర్, జెట్టి రాజగోపాల్, మదన్రెడ్డి, మల్లారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అఖండ దీపం వద్ద టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.తిరుమలలో ఎక్కడా సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ అవకాశం ఇచ్చిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**వేములపల్లి నవంబర్ 06 సూర్య న్యూస్ :** ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం నిజాంవుద్దీన్ అన్నారు బుధవారం మండలంలోని ఆమనగల్ గ్రామంలో ఐకెపి



కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2300, రూపాయలు చెల్లిస్తారన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిసి రమణ, సి అర్ పి నాగలక్ష్మి, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు నాగమణి, యమునా, కళమ్మ యాప్ ఆపరేటర్ చందన, కమిటీ సభ్యులు పిట్టల స్వప్న, కోల శ్రీవాణి, ఇట్టమళ్ళ రాంబాయి, కోడెదల లక్ష్మమ్మ, ఇట్టమళ్ళ కలమ్మ, దుగ్గే లలిత, తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఏడు వారాల వెంకన్నకు లక్ష విరాళం

**ఆత్రేయపురం నవంబర్06 సూర్య న్యూస్:** ఏడు వారాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవంగా పిలవబడే వాడపల్లి వెంకన్నకు భక్తులు విరాళం చేశారు. కోనసీమ



తిరుమల తిరుపతి వాడపల్లి ఏడువారాల వెంకన్న గా ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర స్వామి ఆలయ అన్నదానం అభివృద్ధికి ఐ పోలవరం మండలం, గుత్తినదీవి చెందిన కంతేటి రామకృష్ణమూర్తి , భార్య విజయలక్ష్మి దంపతులు ఇరువురు కలిసి, వారి కుటుంబ సభ్యులు సుమారు 1,00,008 రూపాయలు వకుళమాత భవన నిర్మాణానికి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు, దాతలకు ఆల్ ఎ డిప్యూటీ కమిషనర్ నల్లా సూర్య చక్రధర్ ఆలయ సిబ్బంది అర్చక స్వాములు వెంకటేశ్వర స్వామి చిత్రపటమిచ్చి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ శ్రమానుభవ శిబిరం

**జగ్గయ్యపేట నవంబర్06 సూర్యన్యూస్** వత్సవాయి మండలంలోని మక్కపేట గ్రామంలో బుధవారంగ్రామీణ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల 4 వ



సంవత్సరం విద్యార్థులు గ్రామ చిత్ర పటాన్ని కెవికె గరికపాడు శాస్త్రవేత్తలు,గ్రామ సర్పంచ్ ఎం గాంధీ, ఎం శివ,విఎచ్ఏ దివ్య,గ్రామ సచివాలయం మరియు రైతు సేవ కేంద్ర మక్కపేట సిబ్బంధితో కలిసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలు, పంట సరళి, రైతుల సమస్యల పై ఈ కార్యక్రమం లో దిగ్విజయంగా ప్రదర్శించారు.గ్రామంలో పరిస్థితులకు అనుగుణంగా రైతులకు సలహాలు సూచనలుఇచ్చారు.ఈ చిత్ర పటాన్ని రైతులకు, పోగ్రాం కొఆర్డినేటర్ కె అచ్చుత రాజ్ ,టిఓటి ఐ వెంకటరెడ్డి,ఎస్ఎంఎస్ రాజశేఖర్ సమక్షంలో వివరించారు.గ్రామ రైతులైన బ్రహ్మం, నాగేశ్వరావు,శ్రీనివాస రావు, తిరుపతయ్య, వెంకయ్య విద్యార్థులకు సహాయ సహకారాలు అందించారు.

# మాకు ఉద్యోగాలు కల్పించండి

**కొడవలూరు నవంబర్ 06 సూర్య న్యూస్** కొడవలూరు మండలం రాచర్లపాడు వద్ద ఉన్న పవన విద్యుత్ పరికరాల తయారీ సంస్థ గమేశా ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్త



వాతావరణం,పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించడం లేదని గేట్ల ముందు బైఠాయించి నిరసన తెలియజేసిన స్థానికులు,నెల్లూరు జిల్లా రాచర్లపాడు వద్ద ఉన్న పవన విద్యుత్ పరికరాల తయారీ సంస్థ గమేశా పరిశ్రమ స్థాపనకు 2017 లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు స్థానికంగాకొడవలూరు, దగదర్తి,రేగడిచేలు ప్రాంతాలకు చెందిన తాము భూముల



కేటాయించామని కానీ పరిశ్రమలో ఉద్యోగాలు మాత్రం తమకు ఇవ్వడం లేదని ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు కల్పిస్తూ భూములు ఇచ్చి నిర్వాసితులుగా మారిన తమకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని స్థానిక నేతలు ఎవరైనా పరిశ్రమలోని ఉద్యోగులతో మాట్లాడాలంటే లోపలికి కూడా పంపించడం లేదని అసలు లోపల ఏం జరుగుతుందో కూడా తెలియడం లేదని వెంటనే తెలియజేశారు

### మైదుగోళం గ్రామంలో...

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**హిందూపురం నవంబర్ 06సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలో లేపాక్షిమండలం కంచి సముద్రం పంచాయతీ లోని బసవన్న పల్లి,మైదుగోళం గ్రామాల యందు బుధువారం



పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం నందు జిల్లా రైతు కేంద్రం సహాయ సంచాలకులు సనావుల్లా పాల్గొనడం జరిగింది. వ్యవసాయ సహాయ సంచాలకులు సనావుల్లా మాట్లాడుతూ కంది, వరి, మొక్కజొన్న పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు మరియు ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగినది. ముఖ్యంగా రైతులు వరి నాట్లు వేసుకునేటప్పుడు వరి నారును మొదలు భాగాన్ని తుంచి నాటుకోవాలని ఇలా నాటుకోవడం వలన కాండంతొలుచు పురుగు యొక్క గుడ్లను నాశనం చేయవచ్చని, మరియు నారు విత్తన శుద్ధి, కాలి బాటలు వల్ల ఉపయోగము, జింక్ సల్ఫేట్ ఉపయోగల గురించి తెలియజేశారు. అలాగే కంది పంట లో మొక్కల మధ్య దూరాన్ని పాటించాలని, ఎక్కువగా వున్నా మొక్కలను మొదటిలోనే తొలగించాలని తెలియచేసినారు . ఈ సమావేశంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి డి శ్రీలత మాట్లాడుతూ రబి క్రాప్ ఇన్సూరెన్స్ గురించి రైతులకు వివరించడం జరిగినది. అలాగే వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ తమశాఖల అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. అదేవిదంగా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాల గురించి అలాగే కొత్తగా నాటిన పండ్ల మొక్కలకు రాయితీ వివరాల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలోజిల్లా రైతు సేవకేంద్రం వ్యవసాయ సహాయ అధికారి లక్ష్మీనారాయణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది పార్ధసారథి, హరి,ప్రజా ప్రతినిధులు, ముఖ్యంగా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటు కోళ్ల పెంపకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 06 సూర్య న్యూస్** సుజాతనగర్ మండలం రాఘవపురం గ్రామంలో రైతు ఆకుల కృష్ణయ్య ఒకటిన్నర ఎకరాల్లో మామిడి తోట తో పాటు చేపడుతున్న నాటు కోళ్ల పెంపకాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాటు కోళ్ల పెంపకానికి రైతు నిర్మించిన షెడ్డు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది, కోళ్ల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, వాటి ద్వారా వచ్చే ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. కోతులు మరియు పిల్లులు రాకుండా రైతు ఏర్పాటు చేసిన సోలార్ ఫెన్సింగ్ ను, కోడిగుడ్ల పొదుగు చేసే యంత్రాన్ని పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం ఒక పంటపై ఆధారపడకుండా మామిడి తోటలో అంతర పంటగా జామ, బొప్పాయి మరియునాటు కోళ్ల పెంపకం చేపట్టిన రైతు ఆకుల కృష్ణయ్యను అభినందించారు. దీనితోపాటు తేనెటీగల పెంపకం, నీటి కుంట ద్వారా చేపల పెంపకంచేపట్టాలని సూచించారు. మహిళా సమాఖ్య సంఘాలు వీరిని ఆదర్శంగా తీసుకొని నాటు కోళ్ల పెంపకం, బాతుల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం చేపట్టాలన్నారు. అనంతరం ఆకుల రామకృష్ణ అనే రైతు నాలుగు ఎకరాల పత్తి చేను లో అంతర పంటగా వేసిన మునగ మరియు ఆకుకూరలు ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ రైతులకు మునగ సాగువలన వచ్చే లాభాలను





గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చని రైతులకు తెలిపారు. కేవలం ఒకే పంట పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు చేపట్టవచ్చున్నారు. మహిళా సమైక్యల ద్వారా రైతు కు అనుకూల ధర చెల్లించి మునగాకు సేకరించి మునగాకు పౌడర్ అమ్మడం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.రాఘవపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ బాటిల్ల తో తయారుచేసిన ఆకృతులను చూసి పంచాయతీ సిబ్బందిని అభినందించారు. అనంతరం సుజాతనగర్ గ్రామంలో మల్లెల వెంకట రామ ప్రసాద్ అనే రైతు నాలుగు ఎకరాల్లో సాగు చేస్తున్న నిమ్మ, ఆపిల్, అవకాడో, బాదం, జామ, ద్రాక్ష, కొబ్బరి, తదితర మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు మల్లెల వెంకట రామ ప్రసాద్ చేసే సాగు శిక్షణ కేంద్రంల ఉందని అభినందించారు. దీనితోపాటు ఔషధ మొక్కల పెంపకం, తేనెటీగల పెంపకం చేపట్టాలని రైతుకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, మహిళా సమాఖ్య సభ్యులు, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల నిరసన

**జగ్గయ్యపేట నవంబర్06 సూర్య న్యూస్ :** నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులైన నంద్రు శ్రీరామమూర్తి పై కేసు నమోదు చేసినందుకు జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కోర్టు విధులు బహిష్కరించి తమ నిరసన తెలియజేశారు. నందిగామ సబ్ కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్న నంద్రు శ్రీరామమూర్తి పై నందిగామ పోలీసులు అక్రమంగా కేసు నమోదును ఖండిస్తూ న్యాయవాదులు విధులకు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపాగ సుందర్ రావు మాట్లాడుతూ నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు నంద్రు శ్రీరామమూర్తి చేసిన తప్పులు ఏమిటని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి వాక్కు స్వాతంత్రం హక్కు, స్వేచ్ఛ స్వాతంత్రం, పత్రిక స్వాతంత్రం, వ్యక్తి స్వాతంత్రం హక్కు ఉందని, తన హక్కుని బహిర్గతం చేశారని, ఇది తప్పని ఆరోపిస్తూ పోలీసులు ఆయనపై పార్టీ రంగు పులిమి కేసు నమోదు చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి దామాల సంతోష్, ట్రెజరర్ మెట్టేల వీరాంజనేయులు, సీనియర్ న్యాయవాదులు నరసరాజు, బసవరాజు, శ్రీనివాస గౌడ్, ధనుంజయుడు, న్యాయవాదులు పూల నాగరాజు, జే అశోక్ కుమార్, హనుమంతరావు, ఆర్ వి ప్రసాద్, మాతంగి నరేష్, కరిసే రత్నబాబు, అమ్ములు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## మైలవరం నియోజకవర్గంలో ముమ్మరంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 06 సూర్య న్యూస్ :** ఓటర్ల నమోదు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించిన మైలవరం శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఎన్డీఏ మహాకూటమి అభ్యర్థి ఆలపాటి రాజా విజయమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపు. నేటితో ఓటర్ల నమోదుకు ముగియనున్న గడువు విజయవాడ రూరల్ మైలవరం నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. ఓటర్ల మోదు ప్రక్రియను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. పార్టీ పిలుపు మేరకు ఎప్పటికప్పుడు పార్టీ శ్రేణులకు సమాయత్తం చేస్తున్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటుహక్కు నమోదు కేంద్రంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొని ఓటు హక్కు దరఖాస్తులను బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ నేటితో ఓటర్ల నమోదు ప్రక్రియ గడువు ముగుస్తుందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం అందరూ సత్వరమే దరఖాస్తుచేసుకోవాలన్నారు. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకటన డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారన్నారు. డిసెంబర్ 30న ఓటర్ల తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు నిర్వహిస్తారని అన్నారు. ఓటు నమోదు చేసుకునే పట్టభద్రులు 2021 నవంబరు 1 లోపు డిగ్రీ/గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికలకు తప్పనిసరిగా నూతనంగా ఓటు నమోదుకోవాలన్నారు. పాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు చెల్లదన్నారు. ఫారం 18 సమర్పించాలని సూచించారు. తగు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి తాజాగా ఓటు హక్కు పొందాలన్నారు. ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లలో ఎలాగైనా ఓటుహక్కు పొందవచ్చన్నారు. ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల అభ్యర్థిగా ఎన్డీఏ మహాకూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) పోటీ చేస్తున్నారని అందరూ ఆయన ఘన విజయానికి కృషి చేయాలన్నారు ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కార్తీక మాసంలో దానం ఎంతో పుణ్యప్రదం

**తాత్వికులు చిట్టా లక్ష్మీ నరసింహాశాస్త్రి**

**జగ్గయ్యపేట నవంబర్ 06 సూర్యన్యూస్** ఎంతో పవిత్రమైన కార్తీక మాసంలో చిన్న దానమైనా ఎన్నో రెట్ల పుణ్య ఫలితాన్నిస్తుందని ప్రముఖ తాత్వీకులు, ఆధ్యాత్మిక వేత్త శివశ్రీ చిట్టా లక్ష్మీ నరసింహ శాస్త్రి అన్నారు. పట్టణం లోని అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానం లో బుధవారం అయ్యప్ప దీక్షా స్వాములకు (మాల దారులకు) సద్దిని, తాత్వికులు , శ్రీ గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు, శివశ్రీ చిట్టా లక్ష్మి నరసింహ శాస్త్రి, యువ నాయకులు శ్రీరాం చినబాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ శాస్త్రి మాట్లాడుతూ కార్తీక మాసంలో ఏ స్వల్ప దానం చేసిన అసంఖ్యాకమైన ఫలితాన్ని ఇస్తుందని, అయ్యప్ప దీక్షా స్వాములకు సద్ది ఏర్పాటు చేయటం ఎన్నో రెట్ల పుణ్యాన్ని ప్రసాదిస్తుందని అన్నారు. ఈ మహా యజ్ఞంలో భాగస్వాములయ్యే దాతలందరూ భగవంతునికి ప్రీతి పాత్రులవుతారని ఆశీస్సులు అందించారు. తొలుత లక్ష్మీ నర సింహ శాస్త్రి దేవస్థానంలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి, గణపతి సుబ్రహ్మణ్య, మాలికపురతమ్మ అమ్మ వారికి పూజలు నిర్వహిం చారు. తొలి రోజు దాత చింతా వెంకట శేషానందం, చింతా నాగేశ్వరరావు, పంతంగి వెంక టేశ్వరరావు చౌడవరపు మల్లి కార్జునరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కొత్త మాసు రామారావు, రెవెన్యూ అధికారి ఏలూరి రాంబాబు, కౌన్సిలర్ కంచేటి గీతారాణి, బీసీ నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు, దేవస్థానం కమిటీ సభ్యులు అయ్యప్ప దీక్షా గురు స్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు తాత్వికులు లక్ష్మీ నరసింహ శాస్త్రి కి ఘన స్వాగతం పలికి, తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు కృతజ్ఞతా పూర్వకంగా సత్కరించారు.





# దేవాలయాల భూములలో కాపాడేనార్థుడే లేడా.. ?

**అవినీతివారిని ప్రోత్సహిస్తున్న సంబంధిత అధికారులు..?**

**పామిడి నవంబర్ 06 సూర్య న్యూస్ :** గతంలో చాలామంది పూర్వీకులు వారి కోరికలు నెరవేర్చినందుకు దేవాలయానికి భూములు రాసి ఇచ్చేవారు దీన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది పామిడి పట్టణంలో వ్యాపారస్తులు దేవాలయ భూములను కబ్జా చేస్తూ సొంత భూముల నెలకు 20వేల రూపాయలు తీసుకొని అనుభవిస్తున్న వారిని పట్టించుకోలేనా ర్ధుడే లేదని భక్తాదులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే పామిడి పట్టణంలో ఉన్నటువంటి ఎద్దులపల్లి రోడ్డులో ఒక యజమాని ఏకంగా 30 వేల నుంచి 40 వేల వరకు బాడిగలు తీసుకొని అనుభవిస్తున్నవారిని పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని భక్తాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వీటికి తోడు దేవాలయ భూమి వారి సొంత ఆస్తుల కబ్జాలు చేసుకుని లీజు ఒకరి పేరు మీద తీసుకొని మరొకరకు బాడుగ లక్షల్లో సంపాదించుకుంటున్నారు పట్టణంలో కొంతమంది వ్యాపారస్తులు భూమిని మాత్రం లక్షల్లో బాడుగలు తీసుకొని బాడుగలు తీసుకుంటూ వారి మాత్రం దేవాలయ భూములు కేవలం వేల రూపాయలు అద్దె తీసుకొని అనుభవిస్తున్న అలాంటి వారిపై చర్యలు తీసుకుంటే నార్దులు లేకుండా పోయారు పామిడి పట్టణంలో కరిబసప్ప స్వామి మఠం భూమి గుంతకల్లు కోదండరాం స్వామి భూమిని అన్యాక్రాంతంగా అక్రమార్కులు వాడుకుంటున్న సంబంధిత అధికారులు చోద్యం చూడటంపై పల అనుమానాలకు తావిస్తుంది గతంలో ఉన్న ప్రజాప్రతినిధులు కొంతమంది చేతివాటాలు తీసుకొని దేవాలయ భూములు కబ్జా చేశారు సంగతి అందరికీ తెలిసినదే ఇప్పుడున్న ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయ భూములు కాపాడుతామని చెప్పినందుకు భక్తాదులు చాలామంది ఎన్డీఏకు తమకు మద్దతు ఇచ్చారు గెలిచిన తర్వాత కోట్ల విలువ చేసే స్థలాలు భూములు ఒక నాయకుడు చేతిలో పెట్టుకొని అనుభవిస్తున్నారు కనీసం మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారు ఎక్కడైనా రెండు సెంట్లు స్థలం కావాలంటే లేనిపోని నిబంధన పెడతారు ఏకంగా దేవాలయ భూముల్లో కాంప్లెక్స్ కట్టుకొని బాడుగలు తీసుకుంటున్న అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ఉండటంపై అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దేవాలయ భూమిని కాపాడి అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని భక్తాదులు కోరుతున్నారు.





## ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు

**పందులు పట్టడంలో స్వైర విహారం**

**పది రోజుల్లో పట్టణంలో పందులు కనపడకూడదు :ఈ వో గోపాల్**

**పామిడి నవంబర్ 06 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్న ప్రజలు అనారోగ్యాలు పడి తీవ్ర ఇబ్బందులు నెలకొంటున్నందున పట్టణంలో పందుల సైరా విహారం చేస్తున్నందున ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు అందులో భాగంగానే గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు బొమ్మి నూరు జయరాం పామిడి మండలం ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో పందులు ఎక్కడ గాని రోడ్ల పై కనపడకూడదు పందులు రోడ్లలో చెత్తాచెదారం తీసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నందున ప్రజల కోసమే పందులు యాజమాన్యం వారికి బుధవారం నోటుసులు ఇచ్చారు మీరు పది రోజులలోపు మీ సొంత స్థలాలు ఊరి బయట పందుల పెంపకం ఏర్పాటు చేసుకోవాలన్నారు అనారోగ్యాలు వస్తున్నందున ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నాం అంతేగాని మాకి ఎవరు ఎవరికి మాకు సంబంధాలు ఉండవు మాకు కేవలం ప్రజల కోసమే పని చేస్తామన్నారు వీటితోపాటు పామిడి పట్టణంలో చాలామంది సొంత స్థలాలలో మురుగునీరు పేరుకుపోయి చెట్లు ఎక్కువగా ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడి అనారోగ్యాల కారు పరిణామని కొంతమంది పామిడి పట్టణ ప్రజలు తమకు తెలియజేసినందుకు కొంతమంది సొంత స్థలాలలో చెట్లు మురుగునీరు పట్టించుకోకుండా ఉన్నందువలన అలాంటి వారికి మీ సొంత స్థలాలలో మీరే హద్దులు ఏర్పరచుకొని శుభ్రంగా ఉంచుకోండి లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వీటితోపాటు కొంతమంది లేనిపోని రోడ్డు విస్తరణలో భాగంగా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ఎన్నికల సమయంలో గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు పామిడి ప్రజలు ఎంతోమంది వందలాదిమంది మీరు గెలిచిన వెంటనే పామిడి పట్టణంలో రోడ్డు విస్తరణ చేస్తే అందరికీ మంచిదని నమ్మి ఓట్లు వేశారు అందులో భాగంగానే గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే మరియు మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు త్వరలో కూడా అన్ని రకంగా పామిడి పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం. ఏది ఏమైనా ప్రజల కోసం ఎక్కడ గాని రాజీ పడకుండా ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు పామిడి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించడానికి సాయశక్తుల పనిచేస్తానని ఈవో గోపాల్ తెలియజేశారు.





## ర్యాలి జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం

**5 బుధవారాలు దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయి**

**ఆత్రేయపురం నవంబర్06 సూర్య న్యూస్:** ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన అభివృద్ధికి భక్తుల వివరాలు చేశారు. 5బుధవారాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే స్వయంభు శ్రీ జగన్మోహిని కేశవ స్వామి గా పిలవబడే ర్యాలీ ప్రముఖ పుణ్య క్షేత్రమైన ఆలయ అన్నదాన అభివృద్ధికి కడపకు చెందిన మేధా రాకేష్ రెడ్డి భార్య దీప్తి దంపతులు ఇద్దరు కలిసి కోరిన కోరిక తీరడం తో ఆన్లైన్ ద్వారా 20 వేల116 రూపాయలను స్వామివారికి పంపించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి దాతలకు స్వామివారి చిత్రపటం చరిత్ర పుస్తకం ప్రసాదం పోస్టు ద్వారా పంపించారు. జగన్మోహిని కేశవ స్వామి అవతారం ర్యాలీ గ్రామంలో స్వయంభుగా వెలిసి ఉండటం ఒక చరిత్ర గా చెప్పుకుంటారు. ఈ ఆలయ ప్రతిష్ట తెలియాలంటే ప్రతి ఒక్కరు ఈ ర్యాలీ గ్రామానికి వచ్చి ఆ జగన్మోహిని కేశవ స్వామి అవతారాన్ని చూడాల్సిందేనని భక్తులు చెబుతూ ఉంటారు. కేశవ స్వామి ఎదురుగా శివలింగం వెలిసి ఉండడం ఒక ప్రత్యేకమైన అనుభూతి అని భక్తులు అభిప్రాయాన్ని చెబుతారు. ఇలాంటి చరిత్ర గల ఆలయ విగ్రహాలను భక్తులు దర్శించుకుంటే ఖచ్చితంగా కోరిన కోరిక తీరుతుందని భక్తులు ఎంతో నమ్మకంతో స్వామివారిని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి దర్శించుకుంటారు.



# నకిలీ బంగారం తనఖా కలకలం..!

**పసిడి కడియాలతో మూడు కోట్లకు టోకరా...!..కమీషన్ల కోసం తనిఖీలను మరిచిన బ్యాంక్ మేనేజర్లు**


**ఆడిట్ తో వెలుగు చూసిన భాగోతం..ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన నకిలీ గోల్డ్ వ్యవహారం**

**మణుగూరు నవంబర్ 06 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ప్రైవేట్ గోల్డ్ లోన్ బ్యాంక్ ల్లో కోట్లల్లో 'పసిడి కుంభకోణం' చోటుచేసుకుంది. ఈ విషయం గత నాలుగు నెలల క్రితం జరిగింది. నకిలీ బంగారం వ్యవహారం బయటకు పొక్కకుండా అంతర్గతంగా సాగదీసుకుంటూ బేరసారాలు కుదరకపోవడంతో ఈ పంచాయితీ ఆల స్యంగా పోలీసు ఠాణా మెట్లు ఎక్కింది. పోలీసు స్టేషన్ లో ఒకరినొకరు ఫిర్యాదులు చేసుకుంటున్న తరుణంలో మీడియాకు తెలిసింది. దీనితో సూర్య వెలుగు దిన పత్రికలో 'ఇత్తడికి పుత్తడి పూత' వెలువడిన కథనం మణుగూరు మండలంలో కలకలం రేపింది. ఎవరూ.? నకిలీ కేటుగాడు అంటూ సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. గోల్డ్ లోన్ బ్యాంకులు కూడా అప్రమత్తమైంది. నకిలీ బంగారంతో బ్యాంకులను బురిడీ కొట్టించి కోట్లు కొల్లగొట్టే సంస్కృతి పెద్ద పెద్ద పట్టణాల్లో, నగరాల్లో జరిగేవి. అలాంటిది టెక్నాలజీ పెరుగుతున్న కొలది పట్టణాల నుండి ఏజెన్సీ ప్రాంతాల్లోకి నకిలీల వ్యవహారం చొరబడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల కేంద్రంగా నకిలీ బంగారం కేటుగాళ్ళు గత కొంతకాలంగా రెచ్చిపోతున్నారు. 24 క్యారెట్ల బంగారం అంటూ గోల్డ్ లోన్ ఇచ్చే సంస్థల వైపు బినామీ పేరులతో పరుగులు పెట్టారు. ఈ సూత్రధారులు చిన్న మొత్తంలో కాకుండా కొడితే కుంభ స్థలాన్నే కొట్టాలి అనుకున్నారో.. ఏమో మొత్తంగా మూడు కోట్లకు కుచ్చుటోపీ పెట్టారు.

**కమీషన్ల కోసం బ్యాంకు మేనేజర్లు సహకారం:-** మణుగూరు మండలానికి చెందిన పూజారి శ్రీనివాస్ కీర్తన గోల్డ్ లోన్ బ్యాంక్ లో నకిలీ కడియాలు కుదవపెట్టి కోట్లలో రుణం తీసుకున్నాడు. ఈ వ్యవహారంలో అందులో పని చేసే బ్యాంక్ మేనేజర్, గోల్డ్ అప్రైజర్ కమీషన్ల కోసం భాగస్వాములై ఈ మోసానికి సహకరించారు. తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా బ్యాంక్ మేనేజర్లు, గోల్డ్ అప్రైజర్ కలిసి ఘాతుకానికి పాల్పడ్డారు. అంతే కాకుండా మండల కేంద్రంలో ఉన్న మిగత గోల్డ్ లోన్ బ్యాంక్ ల కూడా బినామీలను ఇచ్చి రుణం కోసం వెంపర్లాడినట్లు తెలుస్తోంది. ముందుగా ముత్తూట్ గోల్డ్ లోన్ లో పెట్టి పెద్ద మొత్తంలో రుణాలు తీసుకున్నారు. తర్వాత ఆ బ్యాంక్ మేనేజర్ ఉద్యోగం పోతోందనే భయంతో వాటిని విడిపించుకోవాలని వత్తిడి తేవడంతో వేరే బ్యాంక్ మేనేజర్లతో కమిషన్లు మాట్లాడుకుని తీసుకున్న రుణం చెల్లించి క్లోజ్ చేసుకున్నారు.

**మొత్తం కడియాలతో కోట్లు టోకరా...!** పట్టణాల్లో ఇత్తడి కడియాలకు పుత్తడి పూత వేసేటోళ్లతో సంబంధాలు పెట్టుకొని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బ్యాంక్ మేనేజర్లతో కమిషన్లు ఇస్తూ నకిలీ కడియాలతో కోట్లల్లో రుణం తీసుకొని టోకరా పెట్టారు. కీర్తన గోల్డ్ లోన్ మేనేజర్ గా పని చేసిన వంశీ మిగతా గోల్డ్ లోన్ బ్యాంకులకు బినామీలను పంపించి నకిలీ బంగారం కడియాలు పెట్టి మొత్తంగా సుమారుగా రూ. 3 కోట్లు కాజేసినట్లు తెలిసింది. గోల్డ్ రుణం తీసుకొని సంవత్సరాల తరబడి వడ్డీ, అసలు చెల్లించకపోవడంతో ఇతర బ్రాంచ్ ల మేనేజర్లు, అప్రైజర్ తో ఆడిట్ చేస్తే అసలు భాగోతం బయట పడింది.

**పోలీసు ఠాణాకు కేసు:-** నకిలీ పసిడి కడియాల వ్యవహారం ఉద్యోగాలకు ఎసరు వస్తోందనే భయంతో గోల్డ్ లోన్ మేనేజర్లు మణుగూరు పోలీసు ఠాణాకు పరుగులు తీశారు. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగిన చందంగా కమీషన్ల కోసం భారీగా కుంభకోణం చేసి ఏమి తెలియనట్లుగా వీరి వ్యవహారం శైలీ ఉంది. రుణం తీసుకున్న శ్రీనివాస్, కీర్తన గోల్డ్ లోన్ గత మేనేజర్ వంశీ, నకిలీ గోల్డ్ తయారు చేసిన వ్యక్తి ఈ ముగ్గురుపై గోల్డ్ లోన్ మేనేజర్లు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సిఐ దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు. నకిలీ ఆభరణాల ముఠాలు సంచరిస్తున్నాయని తెలియడంతో కలకలం రేగింది. మొత్తానికి పోలీసులు అదుపులో ఉన్న ఇద్దరి వద్ద నుండి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా బంగారు ఆభరణాల మీద రుణం తీసుకోవడానికి ఎవరైన బ్యాంకులకు వస్తే వాటిని ఆధునిక పద్దతుల్లో పరీక్షించాలని పోలీసులు కోరుతున్నారు. ఎవరైనా నకిలీ బంగారాన్ని తీసుకొస్తే తక్షణమే తమకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

# ఏపీఎం నిజాముద్ధిన్



**వేములపల్లి నవంబర్ 06 సూర్య న్యూస్** మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏపిఎం నిజాముద్దీన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వడ్లు అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సి సి రమణ, అధ్యక్షురాలు చెరుకుపల్లి స్వరూప ,వి బి కే ముత్యాల సరిత ,కమిటీ సభ్యులు మౌనిక ,లక్ష్మీ, వెంకటమ్మ, మంగమ్మ ,జోజమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆఫీస్ నూతన... భవన నిర్మాణానికి భూమి పూజ

**దేవనకొండ నవంబర్ 06 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేతులమీదుగా భూమి పూజ




కార్యక్రమంలో చేపట్టినట్లు సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసారావు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం వద్ద నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వ హించారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ సమాజ స్థాపన ధ్యేయంగా నిత్యం ప్రజల కోసం శ్రమించే కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి పార్టీ శ్రేయోభిలాషులు సానుభూతిపరులు విరాళాలు ఇచ్చి తోడ్పాటు అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు, ఆవుల శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ







**నందవరం నవంబర్ 06 సూర్య న్యూస్** : కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం జరుగుతాయని, గత ఐదేళ్ల నుండి వైసీపీ ప్రభుత్వంలో ఒక రోడ్డు కూడా వేసిన దాఖలాలు లేవని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నందవరం మండల పరిధిలోని పొనేకలదిన్నె గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సంద్భంగా త్రాగునీటి ట్యాంక్, కొళాయి కనెక్షన్లు, రోడ్లు, డ్రైనేజీ పనులు అలాగే ప్రస్తుత సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలో వెలసిన శ్రీ పెద్ద రాజుల స్వామివారిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థన చేసి స్వామివారినిదర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గా పెద్దలు ఎమ్మెల్యేకు మర్యాదపూర్వకంగా స్వాగతం కలిగారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలను పరిష్కరించాలి

**నందవరం నవంబర్ 06 సూర్య న్యూస్** : ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేష్ గౌడ్ అన్నారు. బుదవారం నందవరం లో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం



అందజేశరు.ఈ సంధర్భంగా వారుమాట్లాడుతూ.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా గత 17 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై గ్రామపంచాయితీలలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినుందల్లా ఫీల్డ్ అసిస్టెంట్లను మార్చాలని రాజకీయ నాయకులు మా ప్రభుత్వం వచ్చినది. కావున ప్రస్తుతం పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు రాజీనామా చేసి పోండి అని మాపై ఒత్తిడి చేస్తున్నారు. ఇలా ఒత్తిడి తేవడం వలన మన జిల్లాలో మరియు రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మానసిక ఒత్తిడికి గురి అయ్యి ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసుకుంటున్నారు, కొన్ని ప్రాంతాలలో రాజకీయ నాయకులు మహిళ ఫీల్డ్ అసిస్టెంట్లపై లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారని,మేము అనేక సంవత్సరాల నుండి ఈ ఉద్యోగాన్నే నమ్ముకొని విధి నిర్వహణలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా అవినీతి జరగకుండా విధులు నిర్వహిస్తున్నాము. కొంతమంది మండల స్థాయి అధికారులు స్థానిక రాజకీయ నాయకులు చెప్పిన మాటలు విని అధికారులు కూడా ఫీల్డ్ అసిస్టెంట్లపై ఒత్తిడి తెస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని ఇప్పటికైనా గ్రామ పంచాయితీలలో ఫీల్డ్ అసిస్టెంట్లను మార్చాలనే ఆలోచన మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు అర్జునుడు,కృష్ణ,చిన్న ఈరన్న గౌడ్, సోమశేఖర్,శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదికవి నన్నయలో నేడు సాంస్కృతిక వైభవం సదస్సు ప్రారంభం

### వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 06 సూర్య న్యూస్:-** ఆదికవి నన్నయ యూనివర్సిటీ నవంబర్ 7,8 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం సదస్సు నిర్వహిస్తున్నామని, సాంస్కృతిక వైభవాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు సమష్టిగా సహకరించి జయప్రదం చేయాలని వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్(కాప్స్) మధ్య జరిగిన ఎంవోయూ లో భాగంగా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 7,8 తేదీల్లో 'ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం - సదస్సు' పేరుతో సదస్సు నిర్వహిస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించే ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ హాజరవుతారని, 8వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల



బలరామకృష్ణ హాజరవుతారని చెప్పారు. సదస్సుకు కన్వీనర్లుగా ఆచార్య కె శ్రీ రమేష్, ఆచార్య డి జ్యోతిర్మయి డాక్టర్ ఎన్ సజనారాజ్ వ్యవహరిస్తున్నారని అన్నారు. సదస్సు నిర్వహణకు రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్(కాప్స్) ప్రెసిడెంట్ కర్రి రామారెడ్డి, సెక్రటరీ ఓలేటి సత్యనారాయణ లు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సెమినార్ లో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక అస్తిత్వాన్ని ప్రభావితం చేసే అంశాలపై పత్ర సమర్పణలు జరుగుతాయన్నారు. అవధానం, దండకం, శతకం, పద్యకవిత్వం వంటి సాహిత్య ప్రక్రియలు, కూచిపూడి, ఆంధ్రనాట్యం, దింసా గిరిజన నృత్యాలు వంటి జానపద, సాంప్రదాయ నృత్య రీతుల అవిర్భావం, విస్తృతి పై మరియు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జానపద కళారూపాలు- బుర్రకథ. హరికథ, తోలు బొమ్మలాట, తప్పెటగుళ్ళు మొదలైన సాహిత్య జానపద సంస్కృతిక అంశాలపై చర్చలు జరుగుతాయన్నారు. సాంస్కృతిక వైభవం ప్రతిబింబించే విధంగా సమష్టి కృషితో సదస్సును జయప్రదం చేయాలని సూచించారు.

## బాలల సంరక్షణ కేంద్రాలాలో

# రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### జువైనల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం 2015

### సెక్షన్ 41 కింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్

### జిల్లా పరిరక్షణాధికారి కె. భాస్కర రావు

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్06సూర్య న్యూస్:** బాలల సంరక్షణ కేంద్రాలు ఇతర ఏదైనా చట్టం కింద లైసెన్సు తీసుకున్నా, జువైనల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం 2015 లోని సెక్షన్ 41 కింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా




పరిరక్షణాధికారి కె. భాస్కర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలియ చేసినారు.సవరించిన చట్టాలు, నిబంధనల మేరకు 'రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల' కోసం పూర్తిగా కానీ, లేదా పాక్షికంగా కానీ నడుపబడుతున్న బాలల సంరక్షణ కేంద్రాలు జువైనల్ జస్టిస్ చట్టం 2015 లోని సెక్షన్ 41 కి లోబడి తప్పనిసరిగా వారి సంస్థ వివరాలు రిజిస్ట్రేషన్ చేయించుకో వాలన్నారు. ఈ విషయం పై ప్రభుత్వం ఈ నెల 22న అధికారిక ప్రకటన జారి చేసిందని, సదరు వివరాలు , చెక్ లిస్టు అధికారిక వెబ్ సైట్ లో ఉంచడం జరిగిందన్నారు. దరఖాస్తుతో పాటుగా అన్ని డాక్యూమెంట్ల కు సంబంధించిన కాపీలు జత చేసి నవంబర్ 11 లోగా సంచాలకులు, బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధి బాలల సంక్షేమ శాఖ, విజయవాడ కార్యాలయానికి పంపాలన్నారు. పూర్తీ నోటిఫికేషన్, చిరునామా, అర్హతలు, జత పరచాల్సిన డాకుమెంట్లు, చెక్ లిస్టులు మొదలైన వాటిని %ష్ట్రజూ://ఒఎఒ ఖజూ.స్త్రశీఒ.ఱఅ% వెబ్సైట్ లో ఉంచడం జరిగిందన్నారు. దరఖాస్తులను స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే సాఫ్ట్ కాపీస్ పంపాలన్నారు. వివరాలకు తూర్పు గోదావరి జిల్లా పరిరక్షణ అధికారి కె. భాస్కర రావు 9100045409 లేదా తూర్పు గోదావరి జిల్లా బాలల సంరక్షణ అధికారి సి. రాజ్ కుమార్ ను 96405 71098 ఫోన్ నెంబర్ లో సంప్రదించ వచ్చునని తెలిపారు.

## ముగతి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులను

# ప్రారంభించిన ఎమ్మెల్యే

**నందవరం నవంబర్ 06 సూర్య న్యూస్** : మండలం లోని ముగతి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే బీవీ జయనగేశ్వర రెడ్డి బుదవారం రాష్ట్ర బీసీ సెల్





ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూగత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క గుంత కూడా పూడ్చిన దాఖలు లేవని, గుంతల లేని ఆంధ్రప్రదేశ్ గా నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బీవీ అన్నారు. ముగతి గ్రామంలో రహదారి నిర్మాణ రోడ్డు పనులను ఎమ్మెల్యే అటహాసంగా ప్రారం భించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా సీఎం చంద్రబాబు నాయుడు గుంతల రోడ్లో నిర్మాణానికి 200 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. వైసీపీ విష ప్రచారాలు చేస్తుందని, వైసీపీ విష ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని, తెలిపారు.ఇందులో భాగంగానే దీపావళికి దీపం పథకాన్ని ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముగతి టిడిపి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, టిడిపి నాయకులు బాలరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడి తర్వాత విద్యాబోధన

**దేవరపల్లి అక్టోబర్ 06 సూర్య న్యూస్** ఎంపీపీ స్కూల్ లో పార్డ్ ఇండియా మరియు ఇర్కన్ సంయుక్తంగా బడితరువాత విద్యా బోధన కార్యక్రమాన్ని బిషప్ సంతోష్ కుమార్ మానవతా రాష్ట్ర కన్వీనర్ బులుసు సత్యనారాయణ మానవత దేవరపల్లి మండల ఉపాధ్యక్షులు సుభాష్ చంద్రబోస్,పార్డ్ ఇండియా దేవరపల్లి మండల సభ్యులు ఈదూరి దేవిడ్లతో ప్రారంభించటం జరిగింది. ఎం.సుల్తానా మాట్లాడుతూ పార్డ్ ఇండియా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు, విద్యార్డులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరినారు.బలసు సత్యనారా యణ మాట్లాడుతూ పార్డ్ ఇండియా పర్యావరణం మీద కూడా పనిచేస్తుంది, చాలా మంచి కార్యక్రమాలు చేస్తుంది అని





కొనియాడారు.ఆచంట సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ పార్డ్ విద్యని అందరికీ అందించాలి అనే ఉద్యేశ్యం చాలా బాగుంది అన్నారు,ఈ కార్యక్రమంలో విద్యార్డులకు బుక్స్,పెన్,పెన్సిల్,కలర్ పెన్సిల్స్ మరియు స్నాక్స్ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో హె ఎం సుల్తానా, టీచర్ కోమలి, పార్డ్ ఇండియా సభ్యులు సోమసెట్టి, వెంకట్రావు, హేమకుమార్, విద్యార్డులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు చేయూతనివ్వడంలో

# బీమా సంస్థల కృషి భేష్

### ఎన్‌టీఆర్ ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా


**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 06 సూర్య న్యూస్** వరద ప్రభావిత ప్రాంత ప్రజల వాహనాలు వివిధ ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో బీమా సంస్థలు చూపిన



చొరవ ప్రశంసనీయమని ఇప్పటికే 98.20 శాతం క్లెయిమ్‌ల పరిష్కారం పూర్తయిందని మిగిలిన కొద్దిపాటి క్లెయిమ్‌లను కూడా త్వరితగతిన పరిష్కరించాలని బీమా సంస్థలకు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహంతో కలిసి బీమా సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బీమా సంస్థల వారీగా నమోదైన క్లెయిమ్‌లు పరిష్కరించిన క్లెయిమ్‌లు ఇంకా మిగిలియున్న క్లెయిమ్‌లపై చర్చించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ 12,638 మోటార్ వాహనాల క్లెయిమ్‌లు 2,821 ఆస్తుల క్లెయిమ్‌లతో కలిపి మొత్తం 15,459 క్లెయిమ్‌లు నమోదు కాగా 605 ఉపసంహరణ 325 తిరస్కరణకు గురైన క్లెయిమ్‌లు పోనూ 14,529 నికర క్లెయిమ్‌ల్లో ఆన్ అకౌంట్, అండర్ ఆక్షన్‌తో సహా 98.20 శాతం క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్ చేయడం జరిగిందన్నారు. బీమా క్లెయిమ్‌ల పరిష్కారంపై ముఖ్యమంత్రి తొలినుంచి ప్రత్యేకంగా దృష్టిసారించారని ఎలక్ట్రిక్ వాహనాల విడి భాగాలు లభ్యత తక్కువగా ఉండటం, అటాచ్‌మెంట్ రుణాలు ఆర్సీ క్యాన్సిలేషన్ తదితరాల వల్ల కొన్ని క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని.. వీటిని త్వరితగతిన పరిష్కరించి, సెటిల్‌మెంట్ ప్రక్రియను పూర్తిచేయాలని నిధి మీనా సూచించారు.సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.ప్రవీణ్ జీఎం-డీఐసీ బి.సాంబయ్య వివిధ బీమా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటర్ అవగాహన చైతన్య సదస్సు

**మిర్యాలగూడటౌన్ నవంబర్ 06 సూర్య న్యూస్:** మిర్యాలగూడ పట్టణంలోని మీనా ఇంజనీరింగ్ కళాశాలలో ఓటర్ అవగాహన చైతన్య సదస్సును స్వేప్ నోడల్ అధికారి,మిర్యాలగూడ డిఎల్ పిఓ రాఘవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఓటు రూపంలో దానిని సక్రమంగా వినియోగించుకొని సుపరిపాలన అందజేసే ప్రజాప్రతి నిధులను ఎన్నుకోవాలని,కుల,మత, వర్గ,వర్ణ,ప్రాంతలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించు కోవడంతో పాటు మీపరిసరాలలో ఉన్న వ్యక్తులను కూడా చైతన్యవంతం చేయవలసిన బాధ్యత మీపై ఉందని అందుకోసం భారత ఎన్నికల సంఘం పౌరులకు కల్పించిన వివిధ రకాలైన



యాపులను వినియోగించుకొని ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత అంబాసిడర్స్ గా యువతపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరి బాబు, ఎంఈఓ లావురి బాలు నాయక్ ,మాస్టర్ గుడిపాటి కోటయ్య,డి.టి కల్పన,ఫణి




మీనా ఇంజనీరింగ్ కాలేజీ సిబ్బంది,డివిజనల్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ని కలిసిన

# దండిగుంట గ్రామస్తులు



**విడవలూరు నవంబర్ 06 సూర్య న్యూస్** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని మండలంలోని దండిగుంట గ్రామ మాజీ సర్పంచ్ కాగోళ్ల చిన్న మస్తానయ్య, కాగోళ్ల పద్మలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ప్రసన్న కుమార్ రెడ్డి నివాసంలో కలిసిన వీరు మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అన్నం రామచంద్రయ్య , కాగోళ్ల పవన్, లగుతోటి వినయ్, ఈదురు మల్లికార్జున్, కాగుళ్ల అశోక్ పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా బిఆర్ నాయుడు

**దేవరపల్లి అక్టోబర్ 06 సూర్యన్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా బి.ఆర్. నాయుడు నియమితులు కావటంతో హిందూ ధార్మిక సంఘాలు మరియు ఆలయ కమిటీ



సభ్యులు హర్షం వ్యక్తం చేసినారు. మరియు టీటీడీ పాలక వర్గ కమిటీకి భగవంతుని ఆశీస్సులు ఉండాలని దేవరపల్లి శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో మరియు జగద్గురు ఆదిశంకరాచార్య ధ్యాన మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు మాట్లాడుతూ టీటీడీ ప్రతిష్ట ను మరింత ఇనుమడింప జేస్తారని, సాధారణ భక్తులకు ప్రాధాన్యత కల్పిస్తారని కోరుకుంటూ పాలక వర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య ధ్యాన మందిరం కమిటీ చైర్మన్ చర్లంచర్ల హరిబాబు దంపతులు, కార్యదర్శి తోట సత్యనారాయణ, సభ్యులు చిరవూరి సత్యనారాయణ బేబీ దంపతలు, ఎలమాటి సత్యనారాయణ , ఉప్పలపాటి పద్మావతి, నారాయణ లక్ష్మీ రాణి, ముల్లపూడి వెంకటరమణ, చావలక్ష్మీ సునీత, సుతపల్లి సూర్య భాను తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఏజీపీ రత్నకు సత్కారం



**జగ్గయ్యపేట నవంబర్06 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఏజీపీ గా నియమితులైన బూదవాడ గ్రామానికి చెందిన మూడవత్ రత్నను బుధవారం జూనియర్ సివిల్ జడ్జస్ కోర్ట్ ఏజీపీ టి ఎల్ నరసింహారావు న్యాయవాదులతో కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామస్థాయి నుండి హైకోర్టు ఏజీపీగా నియమితులవడం మన ప్రాంతానికి గర్వకారణమని, రత్న మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెట్టెల వీరాంజనేయులు, కుందెన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను దూషించిన వ్యక్తిపై కేసు నమోదు: చిల్లకల్లు ఎస్సై

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్06 సూర్యన్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గంలోని చిల్లకల్లు పోలీసు స్టేషన్ పరిధిలో షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో మంగళవారం రాత్రి తీవ్ర



అసభ్యపదజాలంతో మహిళలను దూషిస్తూ ఇంటి మీదకి రోకలిబండతో దాడి చేసిన చిట్టిప్రోలు సుధాకర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై సూర్యశ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం షేర్ మొహమ్మద్ గ్రామంలో మంగళవారం రాత్రి 8గంటల సమయంలో శ్యామల శ్రీనివాసరెడ్డి ఇంటి పై రోకలి బండతో చిట్టిప్రోలు సుధాకర్ దాడి చేశాడు. ఈ దాడిలో లక్కి రెడ్డి గాయపడ్డాడు. మూడు రోజుల క్రితం శ్యామల శ్రీనివాస్ రెడ్డికి తన ఇంటి పక్కనే ఉన్న సయ్యద్ నాగులమీరాకి గేదెల విషయంలో గొడవ అయింది. ఈ గొడవని అడ్డం పెట్టుకుని పాత కక్షలను మనసులో పెట్టుకొని తాగి శ్రీనివాస్ రెడ్డి ఇంటి మీద దాడి చిట్టిప్రోలు సుధాకర్ దాడి చేశాడు. చిట్టిప్రోలు సుధాకర్ టిడిపి లీడర్. అతనిపై షేర్ మొహమ్మద్ పేట గ్రామ ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి వాడు టిడిపిలో ఉంటే టీడీపీకి దెబ్బ పడటం ఖాయమని షేర్ మొహమ్మద్ పేట గ్రామ ప్రజలు అంటున్నారు. ఇతనని ఇంకా టీడీపీ లో కొనసాగిస్తే తెలుగుదేశం పార్టీకి తీవ్ర విమర్శలు తప్పవని, చిట్టి ప్రోలు సుధాకర్ ని టిడిపి నుంచి సస్పెండ్ చేయాలని షేర్ మొహమ్మద్ పేట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వాలు మారినా మారని సచివాలయ సిబ్బంది పనితీరు...!

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 06 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలంలోని లింగాల గ్రామం సచివాలయం సుమారు 10:30 అవుతున్న తాళాలు





తీయని సిబ్బంది. వివరాలు ఇలా ఉన్నాయి. లింగాల గంగవల్లి పోచవరం ఈ మూడు గ్రామాలకి ఒకటే సచివాలయం. ఈ మూడు గ్రామాల ప్రజలు వివిధ పనుల కోసం సచివాలయం కి వచ్చి వెళ్తుంటారు. ప్రతిరోజు సుమారు టైం 10:30 అయిన తాళాలు తెరుచుకొని సచివాలయం సిబ్బంది కనీసం ఫోన్ చేసినా ఎత్తి సమాధానం చెప్పని సచివాలయం సిబ్బంది. ప్రభుత్వాలు మారుతున్నా సచివాలయం సిబ్బంది టైం పాటించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సరియైన సమయం పాటించేలా సచివాలయం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. ఎన్నాళ్ళున్నావీరి తీరు మారదని ప్రజలు వాపోతున్నారు. సాక్షాత్తు మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన ఉన్న గ్రామంలోనే ఇలాగ ఉంటే సాధారణ గ్రామంలోనే సచివాలయ తీరు ఎలా ఉంటుందో మనం ఊహించుకోవచ్చు అని ప్రజలు సచివాలయ సిబ్బందిని విమర్శిస్తున్నారు.

# యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

### : కె రామకృష్ణ, ఎంఏ.గఫూర్

**దేవనకొండ నవంబర్ 06సూర్య న్యూస్** మండల పరిధిలో ని కప్పట్రాళ్ల గ్రామ పరిసర ప్రాంతాలు మరియు కప్పట్రాళ్ల







రిజర్ ఫారెస్ట్ ఏరియాలో ప్రభుత్వం యురేనియం తవ్వకాల వార్తల నేపథ్యంలో ప్రజల ఆందోళనకు భయభ్రాంతులకు గురవుతున్నారని మానసికంగా తీవ్ర భావోద్వేగానికి లోనవుతున్నరని ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు యురేనియం తవ్వకాలపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఈ ప్రాంత భవిష్యత్తు కోసం యురేనియం తవ్వకాలు ఆపి వేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ శాసనసభ్యులు కే రామకృష్ణ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు యం. ఎ. గఫూర్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు సిపిఐ సిపిఎం పార్టీ ల రాష్ట్ర బృందం కప్పట్రాళ్ల అటవీ ప్రాంతంలోనూ గతంలో బోర్లు వేసిన ప్రాంతాన్ని పరిశీలించి అదేవిధంగా స్థానికులతో స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఎం సిపిఐ నాయకులు బి వీరశేఖర్, మదిలేటి శెట్టిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కే రామకృష్ణ, ఎంఏ గఫూర్ లు మాట్లాడుతూ యురేనియం తవ్వకాల కథనాలపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని అసలే కరువు కరువుతో పాటు గత చరిత్ర మొత్తం ఫ్యాక్షన్ తో తీవ్ర కష్టాలు నష్టాలు గురవుతున్న ఈ ప్రాంత ప్రజలు ఇప్పుడిప్పుడే చైతన్యమై నాలుగు మెతుకులు తినే సందర్భంగా యురేనియం పేరుతో తీవ్ర ముప్పు వచ్చిందని ప్రజలు భావిస్తూ భయభ్రాంతులకు ఆందోళనకు గురవుతున్నారని కానీ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన



ప్రకటన చేయడం లేదని పేర్కొన్నారు ప్రజల ఆందోళన నేపథ్యంలోనే గత వారం పది రోజులుగా రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేస్తున్నారని ఇది శాంతి భద్రతల సమస్య కాకుండా ప్రజల జీవన్మరణ సమస్యగా గుర్తించాలని వారు పేర్కొన్నారు అదేవిధంగా ఉద్యమం చేస్తున్న వారిపైన ముఖ్యంగా యువకుల పైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని తమ గ్రామ భవిష్యత్తు కోసం ఆందోళన చేస్తున్న యువకులది న్యాయమైన పోరాటమని వారిపై కేసులు వారిపై నిర్బంధానికి దిగితే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు రాజకీయాలకతీతంగా ఈ సమస్య కోసం పరిష్కారం పోరాటం చేద్దామని ఈ సమస్య పరిష్కారం మొత్తం కేంద్ర ప్రభుత్వ పెద్దల చేతిలో ఉందని కాబట్టి స్థానిక నాయకులు విమర్శలు చేసుకోకూడదని కోరారు రాబోయే రోజుల్లో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రత్యక్షంగా వామపక్షాలు ఉంటాయని రాష్ట్ర స్థాయిలో సమస్యను తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య సిపిఎం సిపిఐ జిల్లా కార్యదర్శిలు డీ.గౌస్ దేశాయ్,బి.గిడ్డయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నర్సింహులు గ్రామ పెద్దలు రవీంద్ర శర్మ, మల్లికార్జున కోటకొండ గ్రామ పెద్దలు హనుమత్ రెడ్డి ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె రామాంజనేయులు, ఆవుల శేఖర్ సిపిఎం సిపిఐ పార్టీల జిల్లా నాయకులు రాధాకృష్ణ, నారాయణ ,ఆనంద్ బాబు, మునెప్ప నబిరసుల్ రాజాసాహెబ్, రామకృష్ణారెడ్డి, గురుదాస్ ,కృష్ణయ్య, నరసారావు మండల నాయకులు సూరి, బజారి, శ్రీరాములు, మహబూబ్బాషా సుభాన్ శ్రీనివాసులు వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు లో మైనర్ బాలికపై అత్యాచారం




**నెల్లూరు నవంబర్ 06 సూర్య న్యూస్** : వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ టిడ్కో గృహాల్లో మైనర్ బాలికపై ఆటో డ్రైవర్ అత్యాచారం స్నేహితురాళ్ల ద్వారా వెలుగులోకి వచ్చిన వ్యవహారం. మైనర్ బాలిక తల్లి నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు ఆటో డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని విచారణ దీపావళి నుంచి పలు మార్లు అత్యాచారం చేసినట్లు అంగీకరించిన ఆటో డ్రైవర్ బాలికను వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసిన సీఐ అన్వర్ బాషా

## కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబు లక్ష్యం

**వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం**

**ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలి**

**: నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల టౌన్ నవంబర్ 06 సూర్య న్యూస్** : నంద్యాల టౌన్ 40 వార్డులో నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం మని రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ హర్షద్ ,మునియార్ నవాజ్ ,అబ్బాస్ ,దర్గా జాఫర్ , దర్గా జాహిద్ , పఠాన్ జాకీర్ ,ముసం ,యూసుఫ్ ,జగ్గును , మొహధర్, షాహిన్ షా ,అశోక్ ,ఎల్లయ్య , అమీర్ , కామిని మల్లికార్జున ,అయూబ్ , కిషన్ సెట్ , సునీల్ ,ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమైక్య అధ్యక్షురాలుగా రామ తులసి

**గోపాలపురం నవంబర్ 06 సూర్య న్యూస్ :** మండల సమాఖ్య అధ్యక్షురాలుగా కాకర్ల రామ తులసి ఏకగ్రీవ ఎన్నిక జరిగిందని ఏపీఎం రోజూమాణిక్యం తెలిపారు. బుధవారం స్థానిక



మండల సమైక్య కార్యాలయంలో బుధవారం గ్రామ సంఘాల ప్రెసిడెంట్ లు, .ఏపిఎం రోజా మాణిక్యం పర్యవేక్షణలో సభ్యులంతా ఆమోదం తెలవడంతో కాకర్ల రామ తులసిని మండల సమైక్య అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా చేశారు. అనంతరం ఉపాధ్యక్షురాలుగా గుడ్డి గూడెం గ్రామానికి చెందిన పాపోలు రాధిక, కార్యదర్శిగా వాదాల కుంట , మల్లె మొగ్గ ల యశోద కోశాధికారిగా గోపవరం , మల్లిపూడి రమాదేవి, కార్యనిర్వహక కార్యదర్శిగా చెరుకుమిల్లి , బొచ్చు మహాలక్ష్మి లను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలో 18 గ్రామపంచాయతీలో 1635 స్వయం సహాయక సంఘాలు ఉండగా 53 గ్రామ సంఘాలు, మండల సమైక్య కార్యవర్గ ఎన్నికలో మొత్తం 53 మంది గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొనాల్సి ఉండగా 51 మంది గ్రామ సంఘాల 50 గ్రామ సంఘాల అధ్యక్షులు కార్యవర్గ ఎన్నికల్లో పాల్గొని ఏకగ్రీవం చేశారు. నూతనంగా ఎన్నుకొన్న కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేశారు.

# ఎంపీడీవో ఆఫీస్‌లో... స్కిల్ సెన్సెస్ సర్వేపై శిక్షణ

**తూర్పుగోదావరి /సీతానగరం నవంబర్ 06 సూర్య న్యూస్:** సీతానగరం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ కార్యాలయంలో






సమావేశం స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ పి గణేష్ కుమార్ అధ్యక్షతన స్కిల్ సెన్సెస్ సర్వేపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ స్కిల్ సెన్సెస్ సర్వేకు 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సుగల పురుషులు, మహిళలకు వివిధ విభాగాలలో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో, ఆర్మ్ స్ట్రాంగ్,మండల కో ఆర్డినేటర్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవోపీఆర్డీ ఎస్ ఎస్ మూర్తి, శివ గోపాల్, సుమతి, వి ఫణి కుమార్, పి ధనరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకోవాలి : ఎమ్మెల్యే నానాజీ

**కాకినాడ బ్యూరో నవంబర్ 06 సూర్య న్యూస్ :** సిద్ధార్థ హాస్పిటల్ 1983 నుండి రోగులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నారని ఆధునిక సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు(నానాజీ)అన్నారు. సిద్ధార్థ హాస్పిటల్ నందు రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్స సేవలు బుధవారం ఆయన సిటీ ఎమ్మెల్యే కుమారుడు వనమాడి మోహన్ వర్మ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలుగా చెడ్డపేరు తెచ్చుకోకుండా రోగులకు సేవలు అందించడం ఇక్కడి వైద్యుల పనితీరుకు నిదర్శనమన్నారు. వైద్య శాస్త్రంలో వచ్చే ఆధునిక మార్పులు అందిపుచ్చుకోవాలని సూచించారు. అర్థోనిపుణులు ప్రముఖ వైద్యులు డా.ఆదిత్య కృష్ణ ముత్తా,ముత్తా వంశీ కృష్ణ మాట్లాడుతూ మిస్సో రోబోటిక్ సిస్టమ్ పూర్తి ఆటోమేటిక్ టెక్నాలజీ చికిత్స ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రప్రథమమని తెలిపారు. కీళ్ళ మార్పిడి రంగంలో రోబోటిక్ ఒక సంచలనమని అటువంటి సేవలు కాకినాడకు తెచ్చినందుకు చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు. రోబోటిక్ టెక్నాలజీ వల్ల చికిత్స ఖచ్చితత్త్వం పెరుగుతుందని అంతేకాక మానవ తప్పిదం తగ్గుతుందని తెలిపారు. ఈ రోబోటిక్ విధానం వల్ల కండకోత






తక్కువగా ఉంటుందని దానివల్ల నొప్పి తక్కువగా ఉండి రికవరీ వేగంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఆపరేషన్కి ముందుగా మోకాలికి సిటీ స్కాన్ చేసి ఆ సిటీ స్కాన్ లో ఎలా ఆపరేషన్ చేయాలో సర్జన్ ప్లాన్ చేసి ఆ ప్లాన్ ను రోబోలోకి పంపిస్తారు. ఆప్లాన్‌ను రోబో ఖచ్చితంగా నిర్వహిస్తుందన్నారు. రోబోటిక్ యొక్క ఖచ్చితత్త్వం, సర్జరీ యొక్క నైపుణ్యానికి తోడ్పడుతుందని అంతేగాని రోబో ఆపరేషన్లో సర్జన్ సేవలు తప్పనిసరిగా ఉంటాయని అన్నారు. కాకినాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ రోబోటిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇటువంటి రోబోటిక్ కీళ్ళ మార్పిడి సర్జరీ కోసం హైదరబాద్, విజయవాడ వంటి పెద్ద ప్రదేశాలకు వెళ్ళనవసరం లేదని తెలియచెప్పారు. డా.ఐ.వి.రావు, డా.ఆర్వీ. రమణా రావు తదితర వైద్యులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ వ్యవస్థాపకులు డా.ముత్తా వెంకటేష్, డా.శశికళ, డా.ఆదిత్య కృష్ణ, డా.వంశీ కృష్ణ, డా.అగర్వాల్,మల్లిపూడి వీరు,అమన్ జైన్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ గుర్రప్ప అరెస్ట్

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 06సూర్య న్యూస్ :** ఎర్రచందనం కేసులో ప్రమేయం ఉన్న యర్రావారిపాలెం కానిస్టేబుల్ చలమకుంట గురప్ప PC-2958 అరెస్ట్ అయ్యారు. 2 నెలలు క్రితమే అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటూ అదే కానిస్టేబుల్ సస్పెన్షన్ లో కొనసాగుతున్నాడు.ఎర్రచందనం కేసు దర్యాప్తులో కానిస్టేబుల్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ పోలీసులు నమోదు చేసిన ఒక కేసులో , యర్రావారిపాలెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ చలమకుంట గురప్ప PC-2958 కు ప్రమేయంతో పాటు కేసులో ఉన్న ముద్దాయిలతో సంబంధాలు కలిగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.సదరు కానిస్టేబుల్ మరియు A4 ముద్దాయికి మధ్య సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో కూడా నిర్ధారణ అవడంతో తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు,రెడ్ సెండెల్ టాస్క్ ఫోర్స్అధికారులు ఆదేశాల మేరకు పోలీసులు సదరు కానిస్టేబుల్ ను అరెస్టు చేశారు.ఇప్పటికే అదే కానిస్టేబుల్ 2 నెలల క్రితం అవినీతి కార్యకలాపాలకు పాల్పడినందుకు సస్పెన్షన్ లో కొనసాగుతున్నాడు.

### ఈ నెల 5 వ తేదీన జిల్లాలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా

## 32 మంది అభ్యర్థులు ఎంపిక

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబర్ 06 సూర్య న్యూస్** జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 5వ తేదిన నిర్వహించిన జాబ్ మేళాలో 32 మంది అభ్యర్థులు




ఎంపిక అయ్యారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ 5వ తేదీ న నగరంలో నిర్వహించిన జాబ్ మేళాకు 95 మంది అభ్యర్థులు హాజరు అయ్యారాన్నారు.టాటా క్యాపిటల్, ఎస్ వి సి సినిమాస్, శ్రీ రామ్ చిట్స్ %ట% లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు జాబ్ మేళా ద్వారా తమ కంపెనీ అవసరాలకు సరిపడ విద్యార్హతలు ఉన్న 32 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.టాటా క్యాపిటల్ కంపెనీ 20 వేల రూపాయల వేతనంతో మేనేజర్ పోస్ట్ కు ఒకర్ని, 16 వేల 400 రూపాయల వేతనంతో క్రెడిట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 12 మందిని మొత్తం 13 మందిని ఎంపిక చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.అలాగే ఎస్ వి సి సినిమాస్ కంపెనీ 13 వేల రూపాయల వేతనంతో ఆపరేషన్ అసోసియేట్ పోస్టులకు 6 మందిని, శ్రీ రామ్ చిట్స్ %ట% లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 15 వేల రూపాయల వేతనంతో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 13 మందిని ఎంపిక చేసుకున్నాయని కలెక్టర్ వివరించారు.. ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళా ల్లో పాల్గొని యువత ఉపాధి అవకాశాలను పొందాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

### కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి చెందుతున్న

## కొత్తపల్లె పంచాయతి

**ప్రొద్దుటూరు నవంబర్ 06 సూర్య న్యూస్ :** కూటమి హయాంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోంది. వివరాల్లోకి వెళితే, నియోజకవర్గ




పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ నందు గల మైదుకూరు రోడ్డు,డిసిఎస్ఆర్ లాడ్జి నుండి రిలయన్స్ పెట్రోల్ బంక్ వరకు కోటి 25 లక్షల వ్యయంతో మురుగు కాలువ, 100 అడుగుల రహదారి, డివైడర్ల పునరుద్ధరణకు బుధవారం ఉదయం శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ ముక్తియర్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ప్రొద్దుటూరు అభివృద్ధి పథంలో నడుస్తోందని, రిలయన్స్ పెట్రోల్ బంక్ నుంచి వాసవి సర్కిల్ వరకు ఫోర్ లైన్ రహదారి కూడా టెండర్లు పిలిచామని త్వరగా పని మొదలుపెట్టి పూర్తి చేస్తామని, అలాగే నియోజకవర్గంలోని రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం కూడా మొదలుపెట్టామని, కూటమి హయాంలో ఇప్పటికే నియోజకవర్గానికి దాదాపుగా 25 కోట్ల రూపాయల రుణాలు అభివృద్ధికి తెప్పించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, తహసిల్దార్ గంగయ్య, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు బద్వేలి శ్రీనివాసులు రెడ్డి, పీకాక్ బార్ సుబ్బారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## తిరుమల ఆలయ పవిత్రత కాపాడాలి

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**టీటీడీ నూతన పాలక మండలి సభ్యులను కలిసి అభినందనలు తెలిపిప బాలాజి**

**చిలకలూరిపేట నవంబర్ 06సూర్య న్యూస్** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను కాపాడడుతూ, జనసేన పార్టీ అధినేత పవన్





కళ్యాణ్ అప్పగించిన హిందు ధర్మరక్షణకు కట్టుబడి ఉండాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. బుధవారం ఆయన జనసేన తరుపున నియమించబడి టీటీడీ నూతన పాలక మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసే ముందు బొంగునూరి మహేందర్రెడ్డి, అనుగోలు రంగశ్రీ లను మర్యాద పూర్వకంగా కలిసారు. వారిని శాలువలతో సన్మానించి, పూల బొకేలను అందజేశారు. ఈ సందర్బంగా బాలాజి మాట్లాడుతూ టీటీడీ నూతన పాలకమండలిలో జనసేనకు మంచి ప్రాతినిధ్యం లభించిందని, కలియగ దైవంగా భావించే వెంకటేశ్వరస్వామిని సేవ చేసుకొనే భాగ్యం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వల్ల సాధ్యమైందన్నారు. జనసేన నుంచి పవన్కల్యాణ్ సన్నిహితుడు, తెలంగాణ జనసేన ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్రెడ్డి, సినీ ఆర్ట్ డైరెక్టర్, పవన్కల్యాణ్ స్నేహితుడు బూరగాపు ఆనంద్సాయి, జనసేన పార్టీ వ్యవస్థాపక సభ్యురాలు అనుగోలు రంగశ్రీకి కొత్త బోర్డులో చోటు లభించిందని గుర్తు చేశారు. తిరుమల పవిత్రతను కాపాడుతూ కొత్త పాలక మండలి నిర్ణయాలను అనుసరిస్తూ సామాన్య భక్తులకు శ్రీవారి దర్శనం అందేలా కృషి చేయాలని కోరారు. ఆలయాలను పరిరక్షించుకోవడంతో సనాతన హైందవ ధర్మాన్ని పాడుకోవచ్చని బాలాజి తెలిపారు.

# తూకంలో మోసం..!

### రేషన్ దారులకు పంగనామాలు..?

**మహానంది నవంబర్ 06 సూర్య న్యూస్** తూకంలో మోసం చేస్తూ.. రేషన్ దారులకు పంగనామాలు పెడుతున్నట్లు









విశ్వాసనీయ సమాచారం. మండలంలోని మహానంది గ్రామపంచాయతీ లో రేషన్ పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గత కొన్ని నెలల నుంచి ఇదే తంతు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. బుధవారం రేషన్ పంపిణీ విషయంలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు వినియోగదారుల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి తెలిసింది. ఇవి ఏమీ పట్టినట్లు వ్యవహరిస్తూ వినియోగదారులకు చుక్కలు చూపిస్తూ 15 కేజీలు వేయాల్సిన కార్డుదారులకు పది నుంచి 12 కిలోల లోపలనే రేషన్ తూకం వేస్తూ వినియోగదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిసింది. రేషన్ తూకం వేసే ముందు 2 నుండి 3 కిలోలు ఉండే డబ్బాతో కలిపి తూకం వేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కిలో కందిపప్పు కు ఐదు రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. కందిపప్పు అదనంగా కావాలంటే మరో ప్యాకెట్ కు వంద రూపాయలు వసూల్ చేస్తున్నట్లు తెలిసింది. ప్రశ్నించిన వారిని మీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకోండి అని బదులిస్తూ వినియోగ దారులను బెదిరింపులకు గురి చేస్తు యధావిధిగా తనకు ఇష్టం వచ్చినట్లు తూకాల్లో మోసం చేస్తున్నట్లు తెలుస్తుంది. మహానందిలో అధిక భాగం గిరిజనులు మరియు నిరక్షరాస్యులు ఉండటం వారికి వరంగా మారినట్లు తెలుస్తుంది. కూత వేటు దూరంలో మండల రెవెన్యూ కార్యాలయం ఉన్న పర్యవేక్షణలోప కారణంగా ఆడింది ఆటగా పాడింది పాటగా లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తూ ఏదేచ్ఛగా ఇలాంటివి ఇక్కడ సర్వసాధారణం అన్నట్లుగా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. మరి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని కార్డుదారుల నుంచి గుసగుసలు వినవస్తున్నాయి.


## భక్తులకు నాణ్యమైన పదార్థాలు అందించాలి



**మహానంది నవంబరు 06 సూర్య న్యూస్ :** మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందజేయాలని నంద్యాల జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఖాసిం వలి, వెంకట రాముడు లు హెచ్చరించారు. బుధవారం మహానంది పుణ్యక్షేత్రంలో ని హోటల్స్, కూల్డ్రింక్ షాపులను తనిఖీ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కలుషిత ఆహార పదార్థాలు,గడువు ముగిసిన పదార్థాలను విక్రయించడం నెరమన్నారు.

## శ్రీ వాసవి మాత భక్తి గీతాల సీడీ ఆవిష్కరణ

**జగ్గయ్యపేట నవంబర్06 సూర్యన్యూస్** ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిపై కైకలూరుకి చెందిన విద్యాంజలి విద్యాసంస్థల అధినేత,




ప్రిన్సిపాల్, విద్యావేత్త, ఆంగ్ల ఉపన్యాసకులు సయ్యద్ జమీల్ అహ్మద్ స్వయంగా రచించి గానం చేసిన భక్తి గీతాల సీడీని బుధవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాతయ్య భక్తి గీతాలను విని అమ్మవారి వైభవాన్ని, ప్రాశస్త్యాన్ని చక్కటి సాహిత్యంతో కళ్ళకు కట్టినట్లు పాటలను రక్తి కట్టించారని,రచయిత అహ్మద్ ధన్యజీవి అని కొనియాడారు.ముస్లిం మతానికి చెంది కూడా అమ్మవారిపై భక్తితో ఆమె జీవిత చరిత్రను చదివి గేయాలను రాయటం ఎంతో ఆనందంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులు అహ్మద్ కు ఉంటాయని అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో గెల్లా వైకుంఠేశ్వర రావు, కాకరపర్తి రమేష్, పెనుగొండ రాజీవ్, పైడిమర్రి మాల్యాద్రి, వెంకటస్వామి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీతను ఆచరిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోగలం

**తితిదే అందిస్తున్న భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాద పంపిణీ అభినందనీయం**

**డాక్టర్ పార్థసారథి ఆదోని శాసనసభ్యులు**

**ఆదోని నవంబర్ 06సూర్య న్యూస్ :** భగవద్గీతను ఆచరిస్తే ఉన్నస్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోగలమని , ఇది నా జీవితంలో చూసిన అద్భుతమైన పరిణామమని, ఆదోని శాసన







సభ్యులు డాక్టర్ పార్థసారథి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన మానవులందరికీ భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని , విద్యార్థులకు భగవద్గీతను మన జీవితానికి ఎలా అన్వయం చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు సిద్దదేవర మఠం పీఠాధిపతులు దత్త దేవర స్వామీజీ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు వి.శ్రీనివాసరెడ్డి, ఎన్. భీమిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బసన్న గౌడ, భాజపా జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, చిన్న బసప్ప, భీమ లింగారెడ్డి, ఆర్.సోమిరెడ్డి, సత్యనారాయణ, పులికాండప్ప, సురేశ్ బాబు, రాధారెడ్డి, అరుణా రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బందితో పాటు స్వచ్ఛంద ధార్మిక సేవాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దళిత స్మశాన వాటిక లకు దారి చూపండి మహాప్రబ్రో..!

**చిలమత్తూరు (రూరల్) నవంబర్ 06 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కొత్త చామలపల్లి అంబేద్కర్ నగర్ నందు గత 30 సంవత్సరాలుగా స్మశాన వాటికకు దారి లేక








నానా తిప్పలు పడుతూ వర్షం వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులతో చనిపోయిన వారి మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకొని వెళ్లేటప్పుడు పొలాల్లో గట్ల అంచుల మీద గ్రామ ప్రజలు బంధువులు అసౌకర్యా నికి గురవుతున్నారు స్మశాన వాటికకు వెళ్లే పరిస్థితి ఎవరైనా చూస్తే కన్నీరు మున్నీరు కావాల్సిందే ఎన్నో ఏళ్లుగా కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు కొందరు ఈ సమస్యపై హామీలు ఇచ్చి ఆ తర్వాత అటువైపు కన్నెత్తి చూడటం లేదు ఈ సమస్యపై ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి పురోగతిలేక చేతులెత్తేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి మా స్మశాన వాటికకు దారి చూపించి మా సమస్యను పరిష్కరించవలసిందిగా కొత్తచామలపల్లి కాలనీవాసులు కోరుతున్నారు.

### చెరువులకు ఉత్తర కాలువ

## సాగునీరు విడుదల

**దగదర్తి నవంబర్ 06 సూర్య న్యూస్** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో కావలి శాసన సభ్యులు దగు మాటి వెంకట కృష్ణ రెడ్డి



ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవి కుమార్ చౌదరి ఈ ఆరు గ్రామాల చెరువు లకు దుండిగం మనుబోలుపాడు మరెళ్లపాడు ఐతంపాడు రంగసముద్రం మీదగా వచ్చే సోమశిల ఉత్తర కాలువ నీరు చెరువు లకు విడుదల చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కంద్రా కోటప నాయుడు రెడ్డిమాచు రవీంద్ర నాయుడు కంద్రా వెంకటేశ్వర్లు, చేజర్ల ప్రభాకర్ రెడ్డి, పాపన మల్లికార్జున రెడ్డి, నెలపాటి సుబ్బా నాయుడు, శివయ్య, మల్లికార్జున, రత్నం హాజరత్తయ్యగా చెన్నూరు సర్పంచ్ నాయక్ గిరి శ్రావణ్ కార్యకర్తలు రైతులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు టీవి రత్నకుమార్‌కు నివాళి

**తాళ్లపూడి/నిడదవోలు నవంబర్ 06 సూర్య న్యూస్ :** ఆగిరిపల్లి ప్రధానోపాధ్యాయుల రెసిడెన్షియల్ ట్రైనింగ్ నందు ఉండి మండలం ఉనుదుర్రు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వి రత్నకుమార్ మరణించడం చాలా బాధాకరం రెసిడెన్షియల్ విధానంలో ట్రైనింగులు పెట్టడం వలన వైద్య పరమైన మరియు ఇతర అనేక రకాల ఇబ్బందులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.శిక్షణలు రెసిడెన్షియల్ విధానంలో వద్దని పాఠశాల సమయాలలో మండల స్థాయిలో ఇవ్వాలని అనేకమార్లు విద్యాశాఖ అధికారులకు విన్నవించినా పెడచెవిని పెట్టిన రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పంతంతో రెసిడెన్షియల్ విధానంలోనే శిక్షణ కార్యక్రమమును ఏర్పాటు చేసి ఉపాధ్యాయుని మృతికి కారణమైనారు వీరిపై తగిన చర్యలు తీసుకోవాలి విద్యాశాఖ అధికారులు సదరు ఉపాధ్యాయుని



మృతికి బాధ్యత వహించాలి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి వారి మిగిలిన సర్వీస్ ను కూడా పెన్షన్ కు పరిగణించాలి మిగిలిన సర్వీసు కాలానికి జీతం చెల్లించాలి అదేవిధంగా వెంటనే రెసిడెన్షియల్ ట్రైనింగ్ లను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి దుర్గారావు, పి సువర్ణరాజులు ఒక ప్రకటనలో కోరారు పశ్చిమగోదావరి జిల్లా ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట రత్నకుమార్ తెల్లవారుజామున ఆగిరిపల్లి హీల్ స్కూల్ లో లీడర్ షిప్ ట్రైనింగ్ లో ఉండగా హార్ట్ అటాక్ తో మరణించారని తెలియచేయుటకు చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాము అని ఏపీటీయఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ తెలియజేశారు.

### సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక కథనానికి

# విశేష స్పందన

**దుత్తలూరు నవంబర్ 06సూర్య న్యూస్** మండల పరిధిలోని నందిపాడు ఎస్సీ కాలనీలో రోడ్ల మీద గత రెండు వారాలుగా ఉన్న మురికి నీటి విషయంలో నిన్నటి రోజున సూర్య





ప్రభుత్వాలు మారినా అధికారులు మారినా మారని నందిపాడు

ఎస్సీ కాలనీ రోడ్ల దుస్థితి..!

ఎస్సీ కాలనీ అంటే ఎందుకు అంత చులకన భావం అంటున్న కాలనీ వాసులు..!

చినుకు పడితే చాలు సముద్రాన్ని తలపిస్తున్న నందిపాడు ఎస్సీ కాలనీ రోడ్లు

మురికి నీరు నిల్వ ఉండటం వలన విజృంభిస్తున్న దోమలు..భయాందోళనలో ఎస్సీ కాలనీ ప్రజలు

ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోని అధికారులు

అసలే సీజన్ కావడంతో భయంతో బిక్కు బిక్కు మంటున్న ఎస్సీ కాలనీ ప్రజలు

జ్వరాలతో మగ్గుతున్న నందిపాడు ఎస్సీ కాలనీ

దుత్తలూరు నవంబర్ 05సూర్య న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాల నేపథ్యంలో దుత్తలూరు మండలం నందిపాడు ఎస్సీ కాలనీ లోని రోడ్ల మీద అక్కడక్కడ భారీగా నీరు నిల్వ ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ వాసులు మాట్లాడుతూ, ఈ మధ్య మండలం లో పడినటువంటి భారీ వర్షాల కారణంగా కాలనీలోని రోడ్ల మీద అక్కడక్కడ పెద్ద ఎత్తున నీరు నిల్వ ఉండడంతో నడవడానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు.అసలే సీజన్ కావడంతో నిల్వ ఉన్నటువంటి నీటి మీద దోమలు వాలి గుడ్లు పెడతాయని ,అనంతరం దోమలు ఎక్కువగా విజృంభించి అవి కుట్టడం వలన జ్వరాలు, మరియు డెంగ్యూ, మలేరియా, మోదకాలు వంటి అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లిన పాపాన పోలేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్షాలు పడి ఇన్ని రోజులు అవుతున్నా ఇప్పటి వరకు అధికారులు ఎస్సీ కాలనీలో రోడ్ల మీద ఉన్న వర్షపు మురికి నీటి విషయంలో మాకేమి పట్టదు అన్నట్టు వ్యవహరించడం పై, ఎస్సీ కాలనీ అంటే ఎందుకింత చిన్నచూపు అని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయంలో పంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఇప్పటి వరకూ ఎటువంటి స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీరు నిల్వ ఉన్న రోడ్లను సందర్శించి వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరారు.

వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక లో వచ్చిన కథనానికి విశేష స్పందన లభించింది. ఈ మేరకు బుధవారం సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి, ఎస్సీ కాలనీని సందర్శించడం జరిగింది.అనంతరం తగు చర్యలు చేపట్టి నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించి శానిటేషన్,బ్లీచింగ్ పౌడర్ వంటివి చల్లడం జరిగింది. ఇందులో భాగంగా దుత్తలూరు మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్డీ ఆయుబ్ అఫ్సర్ ఆధ్వర్యంలో సి హెచ్ ఓ ఓంకారయ్య, సూపర్వైజర్ ఎస్ కె ఖాజా మొహియుద్దీన్ , ఎమ్ పి హెచ్ ఎస్ అస్వదుల్లా , ఎ ఎన్ ఎమ్ లు, ఆశావర్కర్లు ఎస్సీ కాలనీని సందర్శించి మెడికల్ క్యాంపు నిర్వహించారు. తదుపరి దగ్గు, జలుబు, జ్వరాలు వంటి బలహీనతలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు

**హిందూపురం నవంబర్ 06 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండలంలో భూ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నుంచి రెవిన్యూ గ్రామ సభలు తాసిల్దార్ తెలిపారు.ఇందులో భాగంగా నవంబర్ 8వ తేదీ కోడిపల్లి గ్రామంలో 12వ తేదీ శనివారం గ్రామంలో పదుమూడవ తేదీ మాన్నెంపల్లి గ్రామంలో 14వ తేదీ కంచి సముద్రం గ్రామంలో 15వ తేదీ చాలా సముద్రం గ్రామంలో 19వ తేదీ కల్లూరు గ్రామంలో 20వ తేదీ పులమతి గ్రామంలో 21వ తేదీ లేపాక్షి మండల కేంద్రంలో 22వ తేదీ మైదుగోళం గ్రామంలో 26వ తేదీ కొండూరు గ్రామంలో గ్రామ సభలు నిర్వహి స్తున్నట్లు తాహసిల్దార్ తెలియజేశారు.ఈ గ్రామ సభలకు ఆయా గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వారి భూముల సమస్యలు పరిష్కరించుకోవాలని తాహసిల్దార్ కోరారు.

### గాంధీ హిల్ ను పర్యాటక ప్రాంతంగా

# అభివృద్ధి చేస్తాం

**ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**విజయవాడ నవంబర్ 06 సూర్య న్యూస్ :** మహాత్మా గాంధీ స్మారక చిహ్నంగా ఉన్న గాంధీ కొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్య నారాయణ (సుజన చౌదరి) అన్నారు. గాంధీ హిల్ (ప్లానిటోరియం )నక్షత్ర ప్రదర్శనశాలను ఎమ్మెల్యే సుజనా చౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా మూతపడిన ప్లానిటోరియం సుమారు రూ 82 లక్షలతో ఆధునికరించి తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అంతరిక్షం మరియు గ్రహ కదలికల గురించి అవగాహన కల్పించడంలో, మరియు సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన అనేక అంశాలను ప్లానిటోరియం అందిస్తుందన్నారు. త్వరలోనే వీఎంసి అధికారులతో చర్చించి గాంధీ కొండ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, సీఎం హెచ్ ఓ ఇన్చార్జి సురేష్ బాబు, ఈ యి వెంకటేశ్వర రెడ్డి, టెక్నికల్ అడ్వైజర్ నారాయణమూర్తి కూటమి నేతలు అడ్డూరి శ్రీరామ్, బుల్లా విజయ్, అర్షద్, తదితరులు పాల్గొన్నారు.





### సహకారం అందించడం

# బాధ్యతగా భావించాలి

**శాసనసభ్యులు సుజనా చౌదరి**

**విజయవాడ నవంబర్ 06 సూర్య న్యూస్** పశ్చిమ లోని వరద బాధితుల సహాయార్థం శాసనసభ్యులు సుజనా చౌదరి పిలుపుమేరకు సుజనా ఫౌండేషన్, రౌండ్ టేబుల్



ఇండియా, మరియు ఎస్బిఐ కార్డ్స్, దీపక్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బుధవారం సుమారు 1400 మందికి సరిపడా నిత్యవసర సరుకులను పశ్చిమ నియోజకవర్గ వరద బాధితులకు అందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి హాజరై తమ వంతు బాధ్యతగా వరద బాధితులకు సహాయ సహకారాలను అందిస్తున్నామన్నారు. వరదలు తగ్గినప్పటికీ సహాయ సహకారాలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను అభినందించారు. అనంతరం బాధితులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నేత బొమ్మసాని సుబ్బారావు, కూటమి నాయకులు మైలవరపు కృష్ణ, లింగం శివప్రసాద్, బోమ్ము గోవింద లక్ష్మి, కొనికి కొండయ్య, పగడాల కృష్ణ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

### సామాజిక వేత్త దూసర్లపూడి దీక్ష విరమింపజేసిన...

# జిల్లా కలెక్టర్ సగిలిషాన్ మోహన్

**కాకినాడ బ్యూరో నవంబర్ 06సూర్య న్యూస్** 2025-26ఆర్థిక సంఘం నిధులు వచ్చే విధంగా విలీనగ్రామాల తో కాకినాడ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉత్తర్వులు కాపీ అందజేసిన జిల్లా యంత్రాంగం మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు దీక్షా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ జిల్లా అధికారులతో సందర్శించి పరామర్శించారు. పబ్లిక్ డిమాండ్ ను గాంధేయ మార్గంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు చేసిన ప్రజాహిత ప్రయత్నాన్ని ముకుళిత హస్తాలతో అభివాదం చేసి అభినందించారు. కాకినాడలో విలీన గ్రామాలతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సకాలంలో జరిపించి 2025-26 ఆర్థిక సంఘం వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు వహించడానికి సంసిద్ధంగా ఉందని సంబధిత 2పేజీల ఉత్తర్వులను నిమ్మరసం అందించి నిరాహార దీక్ష విరమణ చేయించారు. సుమారు 25నిమిషాల పాటు చర్చించారు. ముఖ్యమంత్రి ని, డిప్యూటీ ముఖ్యమంత్రి ని రాజధాని క్యాంప్ కార్యాలయంలో కలిసేందుకు విలీన గ్రామాలసాధన సమితి ప్రతినిధి బృందానికి ప్రభుత్వ పరంగా అపాయింట్మెంట్ అవకాశం కల్పించాలని పౌరసంఘం నాయకులు కోరిన అంశాన్ని సమ్మతించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ 14 ఏళ్లు గా తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వలసపాకల,వాకలపూడి, రమణయ్య పేట,స్వామినగరం, టీచర్స్ కాలనీ మున్నగు 8 అర్బన్ గ్రామాలు కోర్టు వ్యాజ్యాల కారణంగా ఎన్నికలకు నోచుకోలేదని 2016 లో గెజిట్ గవర్నర్ ఆర్డినెన్సు ద్వారా విలీనం కాబడినప్పటికీ ఎన్నికల కమీషన్ నోటిఫికే షన్ 2017లో రావడం వలన దస్త్రాల ప్రక్రియ పూర్తి





కాకపోవడంతో 48డివిజన్లకే పరిమితమై ఎన్నికలు జరిగాయని గత రెండేళ్లుగా కార్పోరేషన్ ఎన్నికలకు ఆటంకం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి విలీనం సమస్యలు అధికంగా వున్నందున ప్రత్యేక కార్యాచరణ చేపట్టి రెండునెలల్లో ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి వుందని మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ వెల్లడించిన అంశాలను ఉదహరించారు. రాబోయే ఏడాది ఆర్థిక సంఘం నిధులు వచ్చే విధంగా ప్రభుత్వ ప్రక్రియలు అమలవుతాయని పేర్కొన్నారు. రమణరాజు మాట్లాడుతూ 5వ తేదీన దీక్ష చేపట్టిన వెంటనే కలెక్టర్ స్పందించి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తెలియజేసి దీక్షా శిబిరానికి అర్ధరాత్రి వేళ డి ఆర్ వో జె వెంకట్రావు ను పంపించి చర్చలు జరపడం ప్రభుత్వానికి పంపిన 4పేజీల నివేదిక అందించడం నగరానికి వచ్చిన మున్సిపల్ మంత్రి దృష్టికి విషయాన్ని తీసుకు వెళ్ళడం నేరు గా దీక్షా శిబిరానికి వచ్చి నిమ్మరసం అందించి పబ్లిక్ డిమాండ్ దీక్షను విరమింపజేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘీభావం తెలిపిన జాతీయ ప్రాంతీయ రాజకీయ పార్టీల నాయకులకు ప్రజా సంఘాలకు 8విలీనగ్రామాల ప్రజలకు మాజీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో పౌర సంఘం డెస్క్ మీటింగ్ నిర్వహించి సదస్సు నిర్వహణ విలీన గ్రామాలతో కార్పోరేషన్ ఎన్నికల ప్రక్రియ వచ్చే వరకు నిరంతర పాదయాత్ర ద్వారా ప్రజచైతన్య క్రియాశీల కార్యాచరణ చేపట్టేందుకు అన్ని వర్గాల అభిప్రాయం తీసుకుంటామని ప్రకటించారు. చింతపల్లి అజయ్ కుమార్, పెద్దింశెట్టి రామకృష్ణ, తొట్టెంపూడి రాజా, తటవర్తి సుబ్బారావు, జోగా అప్పారావు, ఎం విజయకుమార్, భషీరుద్దీన్, హాసన్ షరీఫ్,జుత్తుక శ్రీనివాసరావు,సరగడ రాంబాబు, పెంకె నూకరాజు, ర్యాలి రవికిరణ్,మద్దు బాబ్జీ,డి ఎన్ మూర్తి,సలాది శ్రీనివాసబాబు, దువ్వూరి సుబ్రహ్మణ్యం, మున్నగు వారు పాల్గొన్నారు.

### డ్వాక్రా సంఘాలను అడ్డు పెట్టుకొని అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరినీ

## వదలిపెట్టే ప్రసక్తే లేదు – ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట నవంబర్ 06సూర్య న్యూస్** గత వైసీపీ ప్రభుత్వ హయంలో నియోజకవర్గంలో డ్వాక్రా సంఘాలను అడ్డుపెట్టుకుని కొందరు అంతులేని అవినీతికి పాల్పడ్డారని, వారెవరినీ వదలిపెట్టబోనని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు.3 మండలాలకు చెందిన APMలు, C.C లు, VOAలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామంలో డ్వాక్రా మహిళల సంతకాలు ఫోర్జరీ చేసి 63 లక్షల రూపాయలు కాజేయడం జరిగిందని, అలాగే 3 మండలాలకు సంబంధించి పలు గ్రామాలలో కోట్ల రూపాయల అవినీతిని చేశారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తేవడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా %వా.ా% గారితో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ 3 మండలాల పరిధిలోని %ూ్రావీ% లు సదరు అవినీతికి పాల్పడిన మొత్తం వ్యవహారం పై మీకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేస్తారని, సమగ్ర విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన యానిమేటర్ల పై కేసులు నమోదు చేయాలని తెలియజేసారు. అలాగే డ్వాక్రా సంఘాలకు చెందిన మహిళలు డ్రైవింగు లైసెన్సు ఉండి, ఆసక్తి ఉంటే కేవలం లబ్ధిదారు 10 శాతం సొమ్ము చెల్లిస్తే,90 శాతం వడ్డీ లేని రుణాలను బ్యాంక్ ద్వారా ఆటోలు ఇప్పించే అవకాశం ఉంటుందని, అలాగే డ్వాక్రా మహిళలకు లక్ష నుండి 10 లక్షల ఋణం వరకూ ఎటువంటి ష్యూరిటీలు లేకుండా ఇవ్వడానికి అవకాశం ఉందని తెలిపారు. అయితే బ్యాంకర్లు పూర్తి స్థాయిలో ఈ ఋణాల మంజూరుకు సహకరించడం లేదని పలువురు ఫిర్యాదు చేయగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ తో మాట్లాడి, బ్యాంకర్లు సహకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గత 4 నెలల నుండి %ుూా%(యానిమేటర్లు) లకు జీతాలు రావడం లేదని పలువురు ప్రత్తిపాటి పుల్లారావు కు తెలియజేయగా,%ఱ=ఱూ% ప్రాజెక్టు డైరెక్టర్ %జీ%. బాలు నాయక్ తో మాట్లాడి వెంటనే యానిమేటర్లకు జీతాలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో 3 మండలాల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్,బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.





### ఆటోనగర్ లో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్

## ఏర్పాటు కి కృషి : ఎంపి కేశినేని శివనాథ్

**ఎంపి ని కలిసిన ఆటో మొబైల్ మెకానిక్స్**

**విజయవాడ నవంబర్ 06 సూర్య న్యూస్** ఆటోమొబైల్ రంగంలో మారిన సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యం పెంచుకునే విధంగా ఆటోనగర్ లో మూడు నాలుగు స్కిల్ డెవలప్



మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఆటో మొబైల్ టెక్నిషియన్ అసోసియేషన్ (ఎ.టి.ఎ) మాజీ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ నాయకులు, కార్యకర్తలు, మెకానిక్స్ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ ను కలిశారు. మెకానిక్స్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆటో మొబైల్ రంగంలో మ్యాన్ పవర్ పెంచే విధంగా, వాహనాల తయారీలో వచ్చిన నూతన టెక్నాలజీకి తగ్గట్లు అప్ గ్రేడ్ అయ్యే విధంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేసి ట్రైయినింగ్ ఇప్పిస్తామని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. రాబోయే కాలంలో విజయవాడ ఆటోనగర్ కి పునర్వైభవం రానుందని చెప్పారు. మెకానిక్స్ అందరూ అందుకు తగ్గట్లుగా అప్ గ్రేడ్ కావాలని పిలుపునిచ్చారు. అశోక్ లైలాండ్, టాటామోటార్స్, భారత్ బెంజ్, మహీంద్ర వంటి కంపెనీలతో మాట్లాడి సిల్క్ డెవలప్ మెంట్ సెంటర్స్ లో ఆ కంపెనీ ప్రతినిధులతోనే శిక్షణ ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గంధం వెంకటేశ్వరరావు(కొండా), సెక్రటరీ షేక్ దస్తగిరి, కోశాధికారి మైలు రామ్మోహన్ రావు (రాము), ఎలక్ట్రికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొడూరు ఆంజనేయులు, సెక్రటరీ జాస్తి సురేష్ పాల్గొన్నారు

### దళితులైనందుకు మధ్యాహ్నం భోజనం పథకంలో భాగస్వాములైన...

# ఎస్హెచ్జి గ్రూప్ సభ్యులు తొలగింపు

**హాలహర్వి నవంబర్ 06 సూర్య న్యూస్ :** తీవ్రంగా ఖండించి,హొలగుంద ఎంఈఓ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ఎంఈఓ సచ్చిదానందకు ఫిర్యాదు చేసిన బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్, మాలమనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందవరం నరసప్పలుఈ సందర్భంగా నాయకులు అమ్రేష్,నరసప్ప, వెంకటేష్,ఎల్లప్ప,ప్రసన్న,గడ్డం హుసేని లు మాట్లాడుతూ హొలగుంద మండలం, వందవాగిలి గ్రామంలో గత 30 సంవత్సరాల నుండి పొదుపు సంఘం యస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు మధ్యాహ్న పథకంలో వంట ఏజెన్సీలో భాగస్వాములై ప్రభుత్వం విరికి ఆర్థిక సపోర్ట్ కల్పించిందని అన్నారు,సుమారుగా 10 గ్రూపులు 80 మంది ఇందులో భాగస్వాములై భోజనం పథకం ద్వారా జీవనం కొనసాగిస్తున్నారన్నారు,ఒక్కో సంవత్సరం రెండు గ్రూప్స్ వారు వంట వండేవారు,ఈ సంవత్సరంలో శివ, గాంధీ, శాంతి,అంబేద్కర్ గ్రూప్ వారు వీరి వంతు ఈ సంవత్సరం వచ్చిందన్నారు,వీరు ఎస్సీ మాదిగ కులానికి చెందిన వారన్నారు,మాదిగ కులస్తులు వండిన వంట బీసీ, ఓసి కులాల పిల్లలు తినకూడదనే ఒక చెడు అభిప్రాయంతో ఈ మధ్యకాలంలో కొత్తగా ఎస్ఎంసి కమటీ చైర్మన్ గా ఎన్నికైన చిగిలి మల్లప్ప మరియు గ్రామ ప్రస్తుత తెలుగుదేశం నాయకులు జీరా బసవరాజు,బెలగల్ ఎంకప్ప, గరవ గోవిందు లు ఆ గ్రూప్ సభ్యుల పైన తప్పుడు సమాచారం ఎంఈఓ, ఎంఆర్ఓ,ఎంపీడీవో గార్లకు అందజేసి వారికి ఏమాత్రం నోటీసులు తెలపకుండా ఏకపక్షంగా



విచారణ పేరుతో వారిని తొలగించి వేరే ప్రైవేట్ వ్యక్తులకు వంట ఏజెన్సీలో భాగం కల్పించడం చాలా దారుణమని మండిపడ్డారు,కేవలం వారు ఎస్సీ మాదిగ కులస్తులైనందుకే ఇలా చేశారన్నారు.సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేయకుండగా తెలుగుదేశం పార్టీ నాయకుల చెప్పు చేతుల్లో వారు చెప్పినట్లుగా తప్పుడు ఎండార్స్మెంట్ వ్రాసి ఆ గ్రూప్ సభ్యులను మిడ్ డే మీల్స్ నుంచి తొలగించడం చాలా అన్యాయమన్నారు.తక్షణమే రీ ఎంక్వయిరీ చేసి వారిని యధా స్థానంలో ఉంచకపోతే జిల్లా,రాష్ట్ర, కేంద్ర స్థాయిలలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తూ ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ లను సస్పెండ్ చేయిస్తామని హెచ్చరించారు. హొలగుంద ఎంఈఓ సచ్చిదానంద మాట్లాడుతూ రీ ఎంక్వయిరీ చేసి పొదుపు సంఘం మహిళలకు న్యాయం చేస్తామని తెలియజేశారు.ఇందులో నా పాత్ర ఏమి లేదని మిడ్ డే మిల్స్ కి చైర్మన్ ఎమ్మార్వో గారేనని మొత్తం హొలగుంద ఎమ్మార్వో గారే చేశారని తెలియజేశారు. అనంతరం బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్ హొలగుంద ఎమ్మార్వోకి ఫోన్లో సమాచారం అడగగా ఎంఈఓ రాసిన స్టేట్మెంట్ ప్రకారమే మేము నిర్ణయం తీసుకున్నామని మా పాత్ర ఏమి లేదని మొత్తం ఎంఈఓ గారిదేనని అన్నారు.ఒకరి మీద ఒకరు అధికారులు నెట్టుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. తక్షణమే మిడ్ డే మీల్స్ లో పొదుపు మహిళలను నియమించి న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వందవాగిలి పొదుపు సంఘం మహిళలు సుజాత,చిన్న గంగమ్మ, తాయమ్మ, లక్ష్మి, మహంకాళి, లలితమ్మ, ఈరమ్మ, దుర్గమ్మ, హంపమ్మ,నరసమ్మ, మారెమ్మ, వన్నూరమ్మ, హనుమంతమ్మ,అంజనమ్మ మరియు వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### వైసిపి కార్యాలయ ప్రారంభోత్సవానికి
# సర్పంచులు,ఎంపీటీసీలు, ఎంపీపీ గైర్హాజరు
### ఉషశ్రీ కార్యక్రమానికి మాల గుండ్ల వర్గం దూరం
### అయోమయంలో వైసిపి క్యాడర్..ఎటు దారితీస్తుందోనని వైసిపి శ్రేణుల ఆందోళన


**గోరంట్ల నవంబర్ 06 సూర్య న్యూస్** పట్టణంలో నూతనంగా హిందూపురం రోడ్డులోని చిత్రావతి నది ఒడ్డున మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నూతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అయితే నూతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభోత్సవానికి మరియు మాజీ మంత్రి ఉషాశ్రీ పర్యటన కార్యక్రమానికి మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన భూమిక పోషిస్తున్న 14 మంది సర్పంచులు 14 మంది ఎంపీటీసీలు ఎంపీపీ ప్రమీల మూర్తితో పాటు వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు హాజరు కాలేదు,అయితే మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ వర్గం గా పేరుపొందిన ప్రజాప్రతినిధులు నాయకులు ఎవరు పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి రాకపోవడం తో వైసిపి శ్రేణుల్లో పలు అనుమానాలకు తావిస్తుంది, ఇలాగే గ్రూపు రాజకీయాలు ఇలాగే కొనసాగితే పార్టీ మనుగడ కష్టమవుతుందని వైసీపీ అభిమానులు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా మాజీ ఇద్దరు మంత్రులకు సరైన సఖ్యత కుదరచడంలో విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, గతంలో మాజీ మంత్రి మాల గుండ్ల నారాయణ ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఇన్చార్జిగా కొనసాగారు, అయితే 2024 ఎన్నికలలో కళ్యాణ్ దుర్గం నుండి మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కు ఎమ్మెల్యేగా బాధ్యతలు అప్పగించడంతోపాటు జిల్లా అధ్యక్షురాలిగా ఇవ్వడంతో రాజకీయ పరిణామాలు పూర్తిగా మారిపోయాయి, ఈ సందర్భంలో మాల గుండ్ల శంకరనారాయణ వర్గాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా దూరంగా పెడుతూ తన వర్గాన్ని తిప్పుతూ కార్యక్రమాలను నిర్వహిస్తోందని సొంత పార్టీ నాయకులే ఆరోపణలు చేస్తున్నారు, ఇలాగే కొనసాగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏ మేరకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

### ప్రెస్ క్లబే కు ఫ్యాన్లు, సిసి కెమెరాల పంపిణి చేసిన
# బిజెపి రాష్ట్ర నాయకులు మేడికుర్తి హరి

**హిందూపురం నవంబర్ 06 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనం అభివృద్ధిలో భాగంగా బుధవారం బిజెపి రాష్ట్ర నాయకులు మెడికుర్తి హరి సీసీ




కెమెరాలను, వాల్ ఫ్యాన్లను ప్రెస్ క్లబ్ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు ప్రెస్ క్లబ్ కు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో కూడా తన వంతు సహకారాన్ని హిందూపురం ప్రెస్ క్లబ్ కు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్ల కమిటీ సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు మేడకుర్తి హరికి కృతజ్ఞతలు తెలిపి ఆయనను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రెస్ క్లబ్ సెక్రటరీ ప్రశాంత్, మహా న్యూస్ రిపోర్టర్ ప్రదీప్, విలేకరులు నాగేంద్ర, రాజగోపాల్, గంగయ్య, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మొరంపల్లి లో టిడిపి సభ్యత్వ నమోదు

**చిలమత్తూరు (రూరల్) నవంబర్ 06 సూర్య న్యూస్** టిడిపి అధిష్టానం పిలుపుమేరకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం




పార్టీ చేపట్టి సభ్యత్వ నమోదు చురుకుగా చేపట్టారు. బుధవారం మండలంలోని మాల్యవంతంలో మండల టిడిపి నేతలు సభ్యత్వ నమోదును చేపట్టారు.ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదులో సభ్యునిగా చేరితే భవిష్యత్తుకు భరోసా దక్కు తుందన్నారు. సభ్యత్వ నమోదులో ఐదు లక్ష రూపాయలు ప్రమాద బీమా పాలసీ ఉందన్నారు రూ. 100 రూపాయలు కట్టిన చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ రెండులక్షలు ఉన్న ప్రమాద బీమాను రూ 5 లక్షలకు పెంచినట్లు తెలిపారు. సభ్యత్వం ఉన్న వ్యక్తి చనిపోయిన రోజు అంత్య క్రియకుల కోసం రూ. పదివేల రూపాయలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్యా, వైద్యం,ఉపాధి కోసం పార్టీ సాయం అందించినట్లు వివరించారు. నియోజక వర్గం లో ప్రజల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సాధిస్తామని నందమూరి బాలకృష్ణ హామీ ఇచ్చారని వారు తెలిపారుఈ కార్యక్రమములో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతా శిబిరానికి కేటీఎస్ విద్యార్థి ఎంపిక
**బి.అబ్దుల్ రెహమాన్**

**రాయదుర్గం నవంబర్ 06సూర్య న్యూస్** గుజరాత్ రాష్ట్రంలోని బాంద్ర పట్టణంలో ఈనెల 8 వ తేదీ నుంచి 14వతేదీ వరకూ నిర్వహిస్తున్న ఎన్ ఎస్ ఎస్. రాయదుర్గం



మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న కే.టీ.ఎస్ ప్రభు త్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి జాతీయ సమైక్యతా శిబిరానికి బి.అబ్దుల్ రెహమాన్ ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ రఘురామమూర్తి బుధవారం ప్రకటనలో తెలిపారు. శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం తరపున పాల్గొనే 10 మందిలో కళాశాల బి.కామ్ సి.ఎ విద్యార్థి అబ్దుల్ రెహమాన్ కు అవకాశం లభించడం చాలా సంతోషం అన్నారు ప్రిన్సిపల్, జాతీయ సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు అభినందనలు తెలిపారు.

# లోన్ ఇప్పిస్తామంటూ లాగిన్ ఫీజు పేరుతో బడా మోసం

**అనపర్తి నవంబర్ 06 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోనూ రుణాలు ఇప్పిస్తామంటూ ప్రాసెసింగ్ ఫీజు పేరుతో అనేక మోసాలు జరుగుతున్నట్టు ప్రజలు చెప్పుకుంటున్నారు వివరాల్లోకి వెళితే పేద మధ్యతరగతి కుటుంబాలను టార్గెట్ గా చేస్తూ కొంత మంది నేరగాళ్లు రుణాలు ఇప్పిస్తామంటూ మభ్యపెడుతున్నారు వాళ్ళ దగ్గర ఆస్తి ఉన్న దానికి సరైన కాగితాలు లేకపోవడం వారికి వ్యాపారం కొరకు లేకపోతే ఆరోగ్యం కోసమో అప్పు కోసం తిరిగిన అప్పు పుట్టకపోవడంతో ఈ నేరగాళ్లను ఆశ్రయిస్తున్నారు ఈ నేరగాళ్లు లోన్ ఇప్పిస్తామని ఆయా కంపెనీకి చెందిన కొంతమంది మోసగాళ్లతో చేతులు కలిపి



వాళ్లని ఇంటికి పంపి వివరాలు తీసుకొని అనంతరం రుణాలు కావలసిన వారికి ఎంత కావాలో కనుక్కుంటారు వాళ్ళు ఎంత కావాలో చెబుతారు సరే అని ముందు లాగిన్ అవ్వాలని ఆ లాగిన్ కి లక్షకు 2000 నుంచి 3000 వరకు లాగిన్ ఫీజ్ అవుతుందని లాగిన్ అవితేనే కానీ మీకు ఎంత అమౌంట్ రుణముగా వస్తుందో తెలియదని బహుశా మీరు అనుకున్నంత రావచ్చు అంటూ పలు మాయ మాటలు చెప్పి వారిని మోసగించి వారి వద్ద నుండి లాగ్ ఇన్ ఫీజు పేరుతో భారీగా గుంజుతారు అనంతరం లాగిన్ అయ్యిందని మీకు మీరు కోరిన అమౌంట్ రావడం లేదని అందులో సగం మాత్రమే వస్తుందని దానికి మేము ఏమి చేయలేమని లాగిన్ ఫీజు వెనక్కి రాదని చెబుతారు రుణం కోసం ఎదురుచూసిన సామాన్యులు వేరే గత్యంతరం లేక అవసరం అయితే అదే అమౌంట్ తీసుకోవడం లేని పక్షంలో తమ కాగితాలను వెనక్కి తీసుకోవడంతో సరిపెట్టుకుంటున్నారు పేద,మధ్యతరగతి వాళ్లను టార్గెట్ చేయడంతో ఈ మోసగాళ్ల గురించి ఏమైనా చెబితే వాళ్లకు ఈ రుణాలు ఇచ్చే వారితో సంబంధాలు కలిగి ఉండటంతో వారికి ఎక్కడా రుణాలు రాకుండా చేస్తారనే భయంతో బయటకు రాకుండా ఉండిపోతున్నారని పలువురు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లోను ఇప్పిస్తామంటూ ప్రకటనలు చేసిన లేదా లోను ఇప్పిస్తామని డాక్యుమెంట్లు తీసుకున్న వారిపై నిఘా ఉంచి వారికి లోను ఇప్పించడానికి కావలసిన రిజిస్ట్రేషన్ ఉందో లేదో చూసి లేని వారిపై ఇలా అక్రమంగా లాగ్ ఇన్ ఫీజు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సీసీ రోడ్లు శంకుస్థాపన

**దగదర్తి నవంబర్ 06 సూర్య న్యూస్** కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణ రెడ్డి ఆదేశానుసారం దగదర్తి మండలం వెలుపోడు గ్రామ పంచాయతీలో తెలుగు దేశం పార్టీ



రాష్ట్ర కార్యదర్శి పమిడి రవి కుమార్ చౌదరి వెలుపోడు పంచాయతీలో సి. సి రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమములో పంచాయతీరాజ్ ఇంజనీరు భాస్కరయ్య మరియు సచివాలయం సిబ్బంది గ్రామ పార్టీ నాయకులు చల్లా శ్రీహరి హరిబాబు హరికృష్ణ పాపన మల్లికార్జున రెడ్డి సురేష్ శంకుస్థాపన కార్యక్రమము లో కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

### కోటి రూపాయలు వాడపల్లి
# ఏడువారాల వెంకన్న ఆదాయం

**ఆత్రేయపురం నవంబర్06 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి ఏడువారాల వెంకన్న వెంకటేశ్వర స్వామి ఆలయం హుండీలను బుధవారం లెక్కించారు.





33 రోజులకు ఆలయ ప్రధాన హుండీల నుండి 84 లక్షల 58 వేల208 భక్తులు కానుకల రూపంలో హుండీలో వేసి చెల్లించుకోగా, అన్నప్రసాదలా హుండీల నుండి 23 లక్షల 73 వేల 89 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లా సూర్య చక్రధరరావు తెలిపారు. అలాగే బంగారం 14 గ్రాములు వెండి 700 గ్రాములు పలు విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయన్నారు. పర్యవేక్షదారులుగా రాజోలు గ్రూపు దేవాలయం ఈవో ప్రసాద్ రాజు, గోపాలపురం గ్రూపు దేవాలయం బి కిరణ్, ఆలయ సూపర్డెంట్ రాంబాబు, అర్చక స్వాములు, గ్రామస్తులు, పోలీసులు, సేవకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### పి హెచ్ సి ని పరిశీలించిన ఏపీ సి ఆర్ పి యఫ్
# కావలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్

**దగదర్తి నవంబర్ 0 6 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కావలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పానేటి నాగరాజు బుధవారం ఉదయం దగదర్తిలో



విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరిపాలు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నగళ్ళ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం గురించి పరిశీలించడం జరుగుతుందని అన్నారు అదే విధంగా ఈరోజు దగదర్తి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించడం జరిగిందని చెప్పారు ఆసుపత్రిలో వైద్యం బాగుందని మెచ్చుకున్నారు వైద్యం విషయంలో డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది బాగా స్పందిస్తున్నట్లు తెలిపారు రోగులకు అన్ని విధాలా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారని ఆయన అన్నారు డాక్టర్లు మాట్లాడుతూ రోగులకు మా పరిధిలో ఉన్న వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు గ్రామాల వారీగా సిబ్బందితో సమాచారం సేకరించి వారికి కావాల్సిన మందులు అందిస్తున్న విషయం వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పానేటి నాగరాజు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన
# చర్యలు తప్పవు...ఎస్ ఐ. మధుసూదన్

**ప్యాపిలి నవంబర్ 06 సూర్య న్యూస్ :** పరిమితికి మించి ఆర్ఎంపీలు వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మధుసూదన్ హెచ్చరించారు . ప్యాపిలి పట్టణంలోని స్థానిక ఆర్ఎంపి లతో పోలీస్ స్టేషన్ లో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ



మాట్లాడుతూ పలు దినపత్రికలలో వచ్చిన కథనాల మేరకు జిల్లా వైద్యాధికారులు వచ్చి తనిఖీలు నిర్వహించారని, ఇప్పటికైనా ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేసే పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రథమ చికిత్స కేంద్రాలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాను ఆర్థికంగా
# ఆదుకోండి : బలిజ రామచంద్ర

**హిందూపురం నవంబర్06 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండలం గలిబిపల్లి గ్రామానికి చెందిన బలిజ రామచంద్ర గత రెండు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఉన్నానని బుధవారం సూర్యా న్యూస్ తో వాపోయాడు. తన కుమారుడు కూడా మూడు సంవత్సరాల క్రితం ట్రైన్ ఆక్సిడెంట్ లో చనిపోయాడని అప్పటినుంచి ఆ బాధతో బాధపడుతూ ఉంటే కిడ్నీ వ్యాధి సోకిందని గత రెండు సంవత్సరాల నుండి తన వద్ద ఉన్న డబ్బులు ఆసుపత్రికి



ముట్టు చెప్పడం జరిగిందని, ప్రస్తుతం ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నానని, దయచేసి తనను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన సూర్యతో పేర్కొన్నాడు. దయార్ద్ర హృదయులు రామచంద్ర ఫోన్ పే నెంబర్ 9505686360కు ఆర్థిక సహాయం చేయలని బాధితుడు కోరుచున్నాడు.

### తెలుగు దేశం పార్టీ సభ్యత్వ
# నమోదు కార్యక్రమం

**హిందూపురం నవంబర్ 06సూర్య న్యూస్ :** పట్టణంలో త్యాగరాజ్ నగర్ లో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పాల్గొని సభ్యత్వ నమోదు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజలు



అధిక సంఖ్యలో ముందుకు రావడం తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణకు నిదర్శనం అని అన్నారు అనంతరం హెరిటేజ్ పాల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్లస్టర్ ఇంచార్జ్ అమర్ గారు 4వ వార్డ్ ఇంచార్జ్ అశోక్ , యూనిట్ ఇంచార్జ్ రమణ,బూత్ ఇంచార్లు సమి ఉల్లా, విజ్జి,బాబు, బుడప్ప, శ్రీధర్, నాయకులు షారిఫ్, ఐడీటీపీ నవీన్, శాంతరాజ్,సబితా, మహర్షి సంఘం అధ్యక్షులు మూర్తి, లీలమ్మ, రాజన్న, రమేష్,నాగేష్, అజయ్, సాయి,3వ వార్డ్ నాయకులు బాబు రెడ్డి బాషా,రాజప్ప, మల్లి,అబూబాకర్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వం చేసింది ఏంటి..?
### జిఓ నెం.3 పై వైసీపీ కి మాట్లాడే నైతిక హక్కు లేదు...టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు నవంబర్ 06సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలో గల మాజీ మంత్రి క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి కిడారి.శ్రావణ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత 5ఏళ్లు గిరిజన ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. జిఓ నెం3 పై వైసీపీ నాయకులు టీడీపీ ప్రభుత్వంపై విమర్శించే నైతిక హక్కు లేదని శ్రావణ్ కుమార్ వైసీపీ పార్టీపై ఘాటు విమర్శలు చేశారు. జీవో నెం 3పై కనీసం రివ్యూ పిటిషన్ వేయలేదని, కనీసం ట్రైబల్ అడ్వైసర్ కమిటీలో జీవో నె.3 పై ఒక చర్చ కూడా జరగలేదని, కనీసం జీవో నెం 3 పున్నరుద్దరణ చేయాలనీ జగన్ ప్రభుత్వంలో టీ.ఏ.సి లో ఒక తీర్మానం కూడా చేయలేని, దౌర్భాగ్య పరిస్థితి నాడు జగన్ ప్రభుత్వంలో ఏర్పడిందని, కనీసం నాడు రాష్ట్ర అసెంబ్లీలో జీవో నెం 3పై చర్చ జరుపలేని ,మీకు టీడీపీని విమర్శించే నైతిక హక్కు లేదని, తెలుగుదేశం పార్టీ హయాంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 275 జీవో తెచ్చి ఆదివాసీ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో జీవో నెం. 3 తెచ్చి



ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసులకే ఉద్యోగలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, నాడు గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం ఒక్క డీస్సి కూడా తీయలేని దౌర్భాగ్యమైన పార్టీ వైసీపీ పార్టీ అని నిరుద్యోగులకు మోసం చేసిందే వైసీపీ గత వైసీపీ జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి శున్యం కాబట్టి రాష్ట్ర ప్రజలు 11 సిట్లకే పరిమితం చేశారని గుర్తు చేశారు.గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు అభివృద్ధికి నిధులు విడుదల చేస్తునందని, వైసీపీ ప్రభుత్వంలో కాంట్రాక్ట్, ఔట్-సోర్సింగ్ ఉద్యోగులకు నిరుద్యో గులకు, భవన,కార్మికులకు ఉపాధ్యాయులకు పూర్తిగా అన్యాయం చేశారు. కాబట్టే వైసీపీకి ప్రజలు గుణ పాఠం చెప్పారని ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన హామిలు పూర్తిగా నెరవేరుష్టమని శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అండీభ సర్పంచ్ తామర్ల.సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, లక్ష్మీపేట మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్,అరకు అసెంబ్లీ ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జ అచ్చిబాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్,టీడీపీ నాయకులు జంపరంగి. తిరుపతి,అశోక్, బుక్క జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న
# స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు

- సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్

**రాయదుర్గం నవంబర్ 06 సూర్య న్యూస్ :** పచ్చని పంటలతో కళకళలాడాల్సిన పంట పొలాలు ప్రస్తుతం బుధవారం డీ.హీరేహల్ మండల కేంద్ర పరిధిలో ఉన్నటువంటి



స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు మరియు కంకర మిషన్ కసర్ల వల్ల వెలువడుతున్న కాలుష్యం వల్ల రైతుల వేసిన పంటలు సరైన దిగుబడి దాకా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.. అంతేకాకుండా ఈ పరిశ్రమల వల్ల వచ్చే కాలుష్యాన్ని పీల్చి పరిశ్రమల చుట్టూ ఉన్న గ్రామాలలోని రైతులు ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఎంత జరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు గానీ కాలుష్య నియంత్రణ అధికారులు గానీ ఆయా పరిశ్రమలు మరియు గ్రామాల వైపు. కనీసం కన్నెత్తి చూడడం లేదని, ప్రజలు పడుతున్న ఇబ్బందుల అట్లాగానే పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల చుట్టూ పంటలు సాగుచేసిన రైతులు వేల రూపాయలను పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయడం జరుగుతోందని అయితే రైతుల పండించిన పంటపై ఈ పరిశ్రమల వల్ల వచ్చే దుమ్ము ధూళి కాలుష్యం పంటలపై ప్రభావం చూపడం వల్ల పంటలు దిగుబడి పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్ర నష్టపోతున్నారని తెలిపారు. మరోవైపు రైతులు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు నష్టపోతున్నామని రైతులను ఆదుకునేందుకు రెవెన్యూ అధికారులు ఆయా పరిశ్రమల యాజమాన్యాల చర్యలు జరిపి రైతులకు తగిన న్యాయం చేయాల్సింది పోయి ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పరిశ్రమల కాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవడంలో రెవెన్యూ అధికారులు అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రైతులు ఒక ఎకరాకు 30 నుండి 40 వేల రూపాయలు వరకు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసి ఈ పరిశ్రమల వల్ల వచ్చే కాలుష్యం వల్ల కనీసం పెట్టుబడి కూడా రాకుండా నష్టపోతున్నారని అలాంటివి రైతులను ఆదుకోవాల్సిన పరిశ్రమల యాజమాన్యం కేవలం ఎకరాకు 1800 నుండి ?2,000 వరకు మాత్రమే నష్టపరిహారం రైతులకు చెల్లించడం దుర్మార్గమైనదని మండిపడ్డారు. అదేవిధంగా పరిశ్రమలకు రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న పంట పొలాలకు కూడా పంట నష్ట పరిహారం ఇవ్వాల్సి ఉందని అయితే పరిశ్రమల యజమానులు మాత్రం ఈ నిబంధనలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

### ఎలకొలను గ్రామంలో సారా తయారికి
# శిబిరాలపై దాడి

బెల్లం ఊటను ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు

**తూర్పుగోదావరి/ రంగంపేట నవంబర్ 06 సూర్య న్యూస్ :** ఎలకొలను గ్రామంలో జీడిమామిడి తోటలో నాటు సారా తయారికి సంబంధించిన బెల్లం ఊటను పట్టుకొని





ధ్వంసం చేసి నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందని ప్రోహిబిషన్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ అడబాల సతీష్ అన్నారు. ప్రోహిబిషన్ ఎన్ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్ ఎం. శివ ప్రసాద్ ఆదేశాలు మేరకు ఆకస్మిక తనిఖీల్లో భాగంగా బుధవారం ప్రోహిబిషన్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ అడబాల సతీష్ నేతృత్వంలో ENFT బృందం తో కలసి ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్స్ రంగంపేట పరిధిలోని రంగంపేట మండలం ఎలకొలను గ్రామం శివారు జీడిమామిడితోటలో నాటు సారా తయారికి సిద్ధం చేస్తున్న 2వేల లీటర్ల బెల్లం ఊటను గుత్తుల సూరిబాబు, నుంచి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడు గుత్తుల సూరిబాబును తదుపరి విచారణ మరియు కేసు నమోదు నిమిత్తం రంగంపేట %వానూ% ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ అప్పగించడం మైనదని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 7 మండలాల్లో రాజమహేంద్రవరం సౌత్, నార్త్, కోరుకొండ, దేవరపల్లి, కొవ్వూరు, నిడదవోలు, రంగంపేట పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో రెండు బృందాలు తనిఖీలు చేస్తూ దాడులునిర్వహిస్తున్నాయన్నారు. నాటు సారా తయారీని ఎవరు చేసినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలో ప్రోహిబిషన్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ బృందం పాల్గొన్నారు.

### నీటి పైప్ షిఫ్టింగ్ కు
# వినతి పత్రం అందజేత

- బండి కిష్టప్ప

**రాయదుర్గం నవంబర్06 సూర్య న్యూస్** వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచనల మేరకు రాయదుర్గం



పట్టణంలోని మున్సిపాలిటీ కమిషనర్ దివాకర్ రెడ్డి, డి ఈ రవి ప్రకాష్ నాయుడు లను కలుసుకుని వినతి పత్రం అందించారు. బుధవారం ఆయన ఆ సంక్షేమ సేవా సమితి కార్యదర్శి ఎన్ టి సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్ లతో కలిసి మునిసిపల్ కార్యాలయం కు చేరుకొని రాయదుర్గం పట్టణంలోని మారెమ్మ దేవాలయం వద్ద ఉన్న వాల్మీకి కళ్యాణ మండపం నీటి పైపు మార్చే విషయమై వినతి పత్రం అందజేశారు . కమ్యూనిటీ భవనం అభివృద్ధి నీటి పైపు మార్పు చేయు విషయమై అవసరమైన నిధులు సమకూర్చేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఎమ్మెల్యే కాలవ సూచించారని ఆ విషయమై వినతిపత్రంలో కూడా చూపారని వాల్మీకి సంక్షేమ సేవా సమితి ప్రతినిధులు కమిషనర్, డి ఈ లకు వివరించారు.

# సిపిఎం ప్రొద్దుటూరు పట్టణ 3వ మహాసభ

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

**ప్రొద్దుటూరు నవంబర్ 06 సూర్య న్యూస్** స్థానిక మున్సిపల్ హాల్ నందు, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం ప్రొద్దుటూరు పట్టణ కమిటీ 3వ మహాసభ కామ్రేడ్స్ ముంతాజ్ బేగం, పకీరయ్య ల అధ్యక్షత ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మహాసభ ప్రారంభించి మాట్లాడుతూ... రాష్ట్ర విభజన చట్టం- 2014 లో పేర్కొనబడిన విధంగా వెనుకబడిన రాయలసీమ నడి ఓడ్డున ఉన్న కడప జిల్లాలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన "సెయిల్ "ఆధ్వర్యంలో భారీ ఇంటిగ్రేటెడ్ ఉక్కు పరిశ్రమ నిర్మించి, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒక లక్ష కుటుంబాలకు ఉపాధి కల్పించి నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించడం ద్వారా రాయలసీమలోని కరువులు, వలసలు నివారించాలని పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంలోని 13వ షెడ్యూల్లో పెట్టినప్పటికీ, అమలు చేయకుండా కేంద్రంలోని, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు దాటి వేస్తూ, మాయ మాటలు చెబుతూ వస్తున్నాయని ఆరోపించారు. ప్రస్తుత సీ.ఎం. చంద్రబాబు గతంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఉన్నారని, ప్రస్తుతం కేంద్రంలోని అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి ఎం.పీ. సీట్లపై ఆధారపడి ఉందని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించడానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇనుప ముడిఖనిజం, విద్యుత్తు, నీరు, రవాణా సౌకర్యాలు ఉన్నప్పటికీ కడప జిల్లాలో స్టీల్ ప్లాంటును నిర్మించేందుకు కృషి చేయడం ద్వారా విభజన హామీల అమలుకు టిడిపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కోరారు. కడప-బెంగళూరు రైల్వే లైన్ 20 సంవత్సరాలుగా 20 కి.మీ. మాత్రమే పూర్తి చేయబడిందని, మిగతా రైల్వే లైను పూర్తి చేయాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరూ చెర్రీ 50% నిధులు కలిసి విడుదల చేసి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. వెనుకబడిన రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయడానికి కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.దశాబ్దాలు గడుస్తున్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి జిల్లాలలోని తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలిగొండ ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్ల పంట కాలువలు పూర్తి చేయడానికి ఈనెల నవంబర్ 11 నుండి ప్రారంభమవుతున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ లో కడప జిల్లా లోని ప్రాజెక్టులకు, పెండింగ్ పనులు పూర్తికి నిధులు కేటాయించాలని, నిర్దిష్ట కాల





పరిమితిలో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కడప జిల్లాలో ఈ సంవత్సరం రుతుపవనాలు ఆలస్యంగా రావటం వల్ల అత్యల్ప వర్షపాతం 33 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయిందని, కొన్ని ప్రాంతాలలో ఇప్పటికే మంచినీరు, పశువుల మేత సమస్యగా తయారయిందని, 16 రకాల మెట్టపైర్లు ఎండిపోతున్న పరిస్థితి జిల్లాలో ఉందన్నారు. కడప జిల్లాలో కరువు మండలాలు ప్రభుత్వం ప్రకటించకపోవడం వ్యవసాయాధికారుల నిర్లక్ష్యమే కారణంగా భావించాలా, మాజీ సీ.ఎం. జిల్లా అని వివక్షత నేటి ప్రభుత్వం చూపుతోందని అర్థం చేసుకోవాలా అని వారు ప్రశ్నించారు. కే.సీ.కెనాల్ పరివాహక ప్రాంతం 8 మండలాలు మినహా, జిల్లా అంతటిని కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు తక్షణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రూ.530 కోట్లతో పులివెందులలో మెడికల్ కళాశాల నిర్మించిన దానిని , మౌళిక వసతులు, ఫ్యాకల్టీ తీరు తెన్నులను పరిశీలించిన నేషనల్ మెడికల్ కౌన్సిల్ , ఎన్.ఎం.పీ. 50 ఎం.బీ.బీ.ఎస్. సీట్లు కేటాయిస్తూ ఆగస్టు 5న ఉత్తర్వులు జారీ చేస్తే టిడిపి ప్రభుత్వం అశాస్త్రీయమైన కారణాలతో, మాజీ సీ.ఎం.పై ద్వేషంతో, వారి నియోజకవర్గం కావటం వల్ల దురుద్దేశపూర్వకంగా అండర్ టేకింగ్ లెటర్ కోరిందని , కడప జిల్లా పై కక్ష కట్టిన రాష్ట్ర సర్కార్ ధోరణి జిల్లా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు మెడికల్ సీట్లు కోల్పోవాల్సి వచ్చిందని, ఈ ప్రాంత విద్యా లోకానికి ఇదో ద్రోహంగా ప్రజలు చూస్తున్నారని,కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ హబ్ కు మంజూరైన ఎం.ఎస్.ఎం.ఈ. టెక్నాలజీ సెంటర్ కమ్ టెస్టింగ్ ఫెసిలిటీని సీ.ఎం.అమరావతికి తరలించటం రాష్ట్ర ప్రభుత్వం చేసిన క్షమించరాని నేరమన్నారు. సీఎం కూడా రాయలసీమ వాసి అన్న విషయం మరిచిపోయారన్నారు. జిల్లా పారిశ్రామికాభివృద్ధికి ఎంతగానో దోహదపడేదని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. వివిధ ఇంజనీరింగ్ రంగాలకు సంబందించిన కోర్సులను ఇది అందిస్తుందని, దీని నిలుపుదల చేయడానికి, జిల్లాలోని టిడిపి 5 మంది ఎమ్మెల్యేలు, టిడిపి జిల్లా అధ్యక్షులు పోలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. కడప జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయింపు 2024-25 రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలని కోరారు. అభివృద్ధి రాష్ట్రమంతటా వికేంద్రీకరణ పద్ధతుల్లో జరగాలని గుర్తు చేశారు. ముఖ్యంగా రైల్వే లైన్లు, రోడ్లు, మౌలిక సదుపాయాలు, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు, అన్ని రకాల విద్యా, వైద్య రంగాల నిర్మాణం మరియు ఐటీ పరిశ్రమ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో స్థానిక వనరులు పరిస్థితులు, వెనుకపాటు తనం, అనుకూలతను చూసి ఏర్పాటు చేయాలని వారు కోరారు. దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు 600 ఎకరాల భూములు ఆక్రమణపై విచారణ చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న 1813 మంది గ్రీన్ అంబాసిడర్లకు పెండింగులో ఉన్న వేతనాలు ఇవ్వాలన్నారు. చేనేత సహకార సంఘాలకు ట్రబుల్ ఆర్ పథకం కింద నిధులు విడుదల చేయాలన్నారు. మహాసభల ప్రారంభానికి ముందు జండా ఆవిష్కరణ సిపిఎం సీనియర్ నాయకులు ఫకీరయ్య చేశారు. మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, ప్రొద్దుటూరు పట్టణ కమిటీ సభ్యులు కే.సత్యనారాయణ, సిపిఎం శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు. ప్రొద్దుటూరు నియోజవర్గం సమగ్ర అభివృద్ధికి ప్రజాసంవత్సరాల జెండాగా భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని అనేక తీర్మానాలు మహాసభల్లో స్థానిక నాయకత్వం ప్రవేశపెట్టి, మహాసభ ఆమోదించి, కార్యాచరణ రూపొందించింది.

### ఖరీఫ్ ధాన్యం కొనుగోలు
# వేగవంతం చేయాలి

**ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తూకం, తేమ శాతం, రికార్డుల డేటా ఎంట్రీ పరిశీలన కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం సిటీ నవంబర్ 06సూర్య న్యూస్:** ప్రస్తుత 2024-25 ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు చేసేందుకు రైతు సేవా కేంద్రాల సిబ్బంది పూర్తి స్థాయిలో



సన్నద్ధంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆకస్మికంగా చాగల్లు మండలం ఉనగట్ల, నెలటూరు రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి... అక్కడ రికార్డులు, డేటా ఎంట్రీ నమోదు, కోతలు కోసిన వివరాలు కొనుగోలు ప్రక్రియ పై వాకబు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరణ కోసం జిల్లా వ్యాప్తంగా 220 రైతూ సేవా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ జిల్లాలో 9.2 శాతం కోతలు పూర్తి అయ్యాయన్నారు. నేలటూరు ఆర్ ఎస్ కె పరిధిలో 700 హెక్టార్ల విస్తీర్ణం సాగు చెయ్యగా, 120 హెక్టార్ల విస్తీర్ణంలో కోతలు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. అదే విధంగా ఉనగట్ల ఆర్ ఎస్ కె పరిధిలో 650 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చెయ్యగా 150 హెక్టార్ల విస్తీర్ణం కోతలు ఇప్పటి వరకు పూర్తి అయినట్లు తెలిపారు. కోతలు పూర్తి అయిన చాలా చోట్ల రైతులు కుప్పలు వేసి అరబెట్టడం జరిగిందనీ, వాటికీ సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసినట్లు తెలిపారు. 2200 హెక్టార్ల విస్తీర్ణంలో ఫైన్ వెరైటీ, 6650 హెక్టార్ల విస్తీర్ణంలో నార్మల్ వేరైటీ కోతలు పూర్తి అయినట్లు తెలియా చేశారు. సుమారు 42 వేల మెట్రిక్ టన్నుల కోతలు పూర్తి కాగా, ఒపెన్ మార్కెట్ లో ఫైన్ రకం 2,100 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాలలో 10,378 మెట్రో టన్నులు కొనుగోళ్లు చేపట్టడం జరిగిందన్నారు.

### ద్విచక్ర వాహనదారులందరు తప్పనిసరిగా
# హెల్మెట్ ధరించాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 06సూర్య న్యూస్:** ద్వికచ్ర వాహనాలు నడిపే వారందరు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు.






బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదాలు పై అవగాహనా కార్యక్రమానికి జిల్లా జడ్జి శ్రీమతి గంధం సునీత ముఖ్య అతిథిగా హాజరై ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశాలు, రాష్ట్ర హైకోర్టు వారి సూచనల మేరకు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ద్విచక్ర వాహనాన్ని నడిపే వారందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. హెల్మెట్లు ధరించని కారణంగా ప్రమాద సమయంలో గాయాలు ఎక్కువగా తగిలే అవకాశం ఉందని పేర్కొన్నారు. గత మాసంలో ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ర్యాలీని కూడా నిర్వహించడం జరిగిందని స్పష్టం చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద బ్యాంకర్స్, హార్లిక్స్ ఫ్యాక్టరీ, ఏపీ పేపర్ మిల్క్ యాజమాన్యాలతో సంప్రదించి వారి సహకారంతో హెల్మెట్ పంపిణీ ప్రక్రియకు జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా హెల్మెట్ కొనుగోలు చేయలేని ప్రభుత్వ కళాశాలలో పేద విద్యార్థులకు, జూనియర్ అడ్వకేట్లకు గత 15 రోజులు క్రితం 148 హెల్మెట్లను పంపిణీ చేసామన్నారు. స్టేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వారు సహకారంతో 250 హెల్మెట్లను పంపిణీ నిమిత్తం అందచేశారన్నారు. నేడు ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బాలికలకు, బాలురుకు, జూనియర్ అడ్వకేట్లకు హెల్మెట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన రెండు రకాల ఉపయోగాలు ఉన్నాయని అనుకోని ప్రమాదాలకు గురైనప్పుడు సురక్షితంగా గాయాలు నుంచి తప్పించుకొని ప్రాణాలను కాపాడుకొనే అవకాశం ఉందన్నారు. హెల్మెట్ ధరించలేదని డిఫెన్స్ వాదన కూడా ఉండదన్నారు. నేడు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ చేసే విధంగా మార్గదర్శకాలు ఇచ్చిన సుప్రీంకోర్టు, హైకోర్టు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా మేము అడిగిన వెంటనే బ్యాంకర్ల ప్రతినిధులు ముందుకు వచ్చి హెల్మెట్లను పంపిణీ నిమిత్తం అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయం వద్ద స్వాముల బిక్ష కార్యక్రమం

## విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు..45 వేల రూపాయలు విరాళం







**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్ 06సూర్య న్యూస్:-** స్థానిక మంగ రౌత్ వీధిలో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన, అయ్యప్ప స్వాముల బిక్ష కార్యక్రమానికి ఘనంగా జరిగింది. ఈ బిక్ష కార్యక్రమానికి విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు 45 వేల రూపాయలు విరాళం అందజేశారు.. రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయం వద్ద, తెల్లవారు జామున ప్రత్యేక పూజలు అభిషేకాలు, నిర్వహించారు. రెండు వందల మంది అయ్యప్ప స్వాములు, రెండు వందల మంది భక్తులు ఈ బిక్షలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, తదితరులు పాల్గొన్నారు.